SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 61, సంచిక 335

విజయవాడ, శనివారం 13-3-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 8 పైసలు

చైనామద్దతుతో తిరుగుబాటుకు అతివాద కమ్యూనిస్టుల కుట్ర

తెలంగాణా తరహా పోరాటానికి సన్నాహం చేసినట్లునందా ప్రకటన

అరెస్టులు ఒక్కరోజు కూడా ఆలస్యం చేయడానికి వీలులేని పరిస్థితి: పార్టీపై నిషేధం విషయం కొంత ఆలోచించాల్సి ఉందని దేశీయాంగ మంత్రి జవాబు

న్యూఢిల్లీ, మార్చి 12 :

సైనికంగాను, సాధన సంపత్తిరూపంలోను పెకింగ్ ప్రభుత్వ మద్దతుతో దేశంలో "తెలంగాణా తరహా సాయుధ పోరాటాన్ని" చెలరేగ చేయడానికి అతివాద కమ్యూనిస్టుపార్టీ రహస్యంగా సన్నాహాలు జరిపిందని కేంద్ర దేశీయాంగశాఖ మంత్రి శ్రీ నందా నేడు ప్రకటించారు.

దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలనే ప్రతిపాదనకు "వేచి చూస్తా"మని వారంతట వారే ఈలోగా మంచి మార్గానికి మారుతారేమో చూస్తున్నామని దేశీయాంగమంత్రి బదులు చెప్పారు,

దేశవ్యాప్తంగా అతివాద కమ్యూనిస్టుల అరెస్టులను గురించి లోక్‌సభ చర్చకు సమాధానం చెబుతూ శ్రీ నందా పైవిధంగా అన్నారు.

అరెస్టులకు పూర్వం రెండు నెలలుగా అతివాద కమ్యూనిస్టులు చైనా నాయకుల అభిప్రాయాల అడుగుజాడలలో తమ ప్రచారం కొనసాగించారు. అట్టి ధోరణితో కూడిన సాహిత్యాన్ని పంపిణీ చేశారు. దేశం రక్షణ సన్నాహాలలో నిమగ్నమై ఉండగా" విప్లవాత్మక సాయుధ పోరాట ప్రధాన్యం గురించి వారు ఉద్ఘాటనలు చేశారు. ఆ క్లిష్ట దశలో ప్రజా సంకల్పానికి వారు ఆ విధంగా భంగం కలిగించారు.

అతివాద కమ్యూనిస్టులు చైనీస్ ప్రచార పత్రాలను రహస్యంగా ప్రచురించారు. పోటీ సంస్థల ద్వారా దేశంలో తమ కార్యకలాపాలు కొనసాగించారు. "సింపాయుత విప్లవం సార్వజనీనమైన సధర్మమనీ, శాంతియుత పద్ధతుల ద్వారా సోషలిజానికి పరిణతి అసాధ్యమనీ, అజ్ఞాతోద్యమ యంత్రాంగాన్ని నిషిద్ధం చేయాలనీ, చైనా ద్వారానే భారత దేశానికి కమ్యూనిజం రాగలదనే" అభిప్రాయాలను వారు తమ పత్రికలద్వారా ప్రచారం చేశారు.

"అదేశాలు, ధనసహాయం" కొరకు అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకులు చైనీస్ రాయబార కార్యాలయంతో సన్నిహిత సంబంధాలను నిరంతరం పెట్టుకొన్నారని శ్రీ నందా అన్నారు.

అలా చేసిన కమ్యూనిస్టు నాయకుడు ఒక్కరోజైనా నెల్లడించవలసిందని శ్రీ నందా ప్రసంగానికి అడ్డు తగులుతూ డాక్టర్ లోహియా ప్రశ్నించారు.

శ్రీ నందా తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత సంవత్సరాంతంలో అతివాద కమ్యూనిస్టులకు "ఒక ప్రధాన సంస్థ" ద్వారా కొన్ని ఆదేశాలు అందినవని అన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ఆలోచించిన తీరులోనే చైనా ప్రధాన్యం హాంగ్‌కాంగ్ ద్వారా, అతివాదులకు అందిందనే విషయం దేశీయాంగమంత్రి, ధృవపరిచారు. "ఎంత మొత్తమో చెప్పడం కష్టం."

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ ఏ దేశీయాంగసంస్థ, ఏ దేశంనుంచి, లేదా విదేశీసంస్థనుంచి, కమ్యూనిస్టుల ధనం పొందారో తెలుపలేదెందుకని ప్రశ్నించారు "అది ఇండియనీయేనా?"

శ్రీ ఎం. ఆర్. మసాని ఈ విషయం పార్లమెంటుకు తెలుపకుండా ఎందుకు ఉంచారు ?

శ్రీ హిరేన్‌ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) ప్రభుత్వంయొక్క ఈ ఆరోపణలను శ్రీ జ్యోతిబాసు నవల్ చేశారని, రుజువు చేయమనీ, ఏ ఆధారంగా ఈ విషయాలు తెలిశాయో తెలుపమని అడిగారని మంత్రిగారికి తెలుసుకదా ? అని ప్రశ్నించారు.

ఒకవేళ బాంక్ ఆఫ్ చైనామనుచే ఈ సహకారం లభ్యమయి ఉంటే, అలా రుజువు చేయమని శ్రీ జ్యోతిబాసు నవల్ చేశారని శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

శ్రీ హేమ్‌బారువా (పి. ఎస్. పి.) "ఇటీవల ఇద్దరు విదేశీ దౌత్యవర్గ సభ్యులు దేశంనుంచి వెలుపలికి పొమ్మన్న ఆదేశాలతో వెళ్లిపోయారు. ఒకవేళ వీరు అతివాదులకు ధనసహాయం చేస్తున్నారా ? వారి విషయం విస్పష్టంగా విడివిడిగా తెలియజేయమని" దేశీయాంగమంత్రిని అడిగారు.

నందా ఇలా జవాబు చెప్పారు : "బ్యాంక్ ఆఫ్ చైనాకి సంబంధించినంతవరకు 1961 సంవత్సరంలోనే దానికి ఇచ్చిన లైసెన్సు ఉపసంహరించుకోడం జరిగింది. అందు చేతదాన్నిబట్టి ఎవరికి దానివల్ల లాభం చేకూరిందో గ్రహించవచ్చును". అతివాదులు, వారికి లభ్యమైన ధనంతో కలకత్తా మహాసభ తరువాత పెద్దపెట్టున హింసాయుతమైన తిరుగుబాటు తీసుకురావాలని పథకాలు వేసుకున్నారు అని శ్రీ నందా చెప్పారు. "కలకత్తా మహాసభ అయిన తరువాత పార్టీ బృందాలుగా విడిపోయి గెరిల్లా మాదిరిగా పోరాటాలను ఇతర విధ్వంసకాండల్లోను శిక్షణ ఇవ్వాలనుకున్నారు. వారు సాంకేతిక కరికరాలనీ వ్యవహరించే ఆయు

(మిగతా 3 వ పేజీ చూడుడు)

శ్రీశైలం ప్రాజెక్టుకు అమెరికా సహాయం

ముఖ్యమంత్రి ప్రభృతులతో అమెరికన్ ఇంజనీర్ చర్చలు

హైదరాబాదు, మార్చి 12 : శ్రీ శైలం ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చే సహాయం గురించి అమెరికా సహాయ సంస్థకు చెందిన చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. డబ్ల్యు. మాన్సే నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ ఎ. పి. నుల్లారెడ్డి గారలను కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

తర్వాత శ్రీ మాన్సే గౌరవార్థం పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. పి. నుల్లారెడ్డి విందు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. ఎస్. అనంతరామన్ పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి, పబ్లిక్ వర్క్స్ శాఖ ఆదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు శ్రీ శైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. వి. రెడ్డీ, నాగార్జునసాగర్ డామ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. రంగనాథస్వామి నాగార్జునసాగర్ కాల్వలు చీఫ్ ఇంజనీర్ శ్రీ వి. మార్కండేయనారాయణ విందుకు హాజరయ్యారు.

శ్రీ మాన్సే నిన్న శ్రీశైలం వెళ్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని తనిఖీ చేసి నేడు అక్కడకు వచ్చారు. ఆయన నేటి రాత్రి బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు. అక్కడ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును కలుసుకొంటారు.

శ్రీ మాన్సే ఇక్కడ ఉండగా శ్రీశైలం ప్రాజెక్టుకు సహాయం చేయడానికి గల అవకాశాలను గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

రాష్ట్రపతి లండన్ పయనం

న్యూఢిల్లీ, మార్చి 12 : నేత్ర చికిత్సకై రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ సోమవారం రాత్రి బయలుదేరి లండన్ వెడతారు.

ఆయన లండనులోనెలరోజులు ఉంటారు.

ఈ నెల రోజుల కాలంలో రాష్ట్రపతి విధులు నిర్వహించేందుకై ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్‌హుస్సేన్ మంగళవారంనాడు ప్రమాణస్వీకారం చేస్తారు.

విజయవాడ వద్ద కొత్త ఆసుపత్రి

రు 50 వేల ఖర్చుతో నిర్మాణం ప్రారంభం కాగలదని ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 12

విజయవాడవద్ద నున్న గుణదలలో 50 వేల ఖర్చుతో కొత్త ఆసుపత్రి నిర్మాణం ప్రారంభం కాగలదని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ శాసనసభలో ప్రకటించారు.

ప్రజారోగ్య వైద్య శాఖ పద్దులను ఆంధ్ర రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెడుతూ ఆరోగ్య శాఖ మంత్రి ఆంధ్ర ప్రాంతంలో తాలూకా కేంద్రాలలోని ఆసుపత్రులను అభివృద్ధి చేయుటానికి 75 వేలు కేటాయించినట్లు దీనిలో నుండి విజయవాడ వద్ద నిర్మించబడుతున్న ఆసుపత్రికి 50 వేలు ప్రారంభంలో నిర్మాణానికి ఖర్చు పెడుతున్నట్లు ఆయన ప్రకటించారు.

"విజయవాడలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ వైద్యాలయంలో కొత్తగా నిర్మించిన బ్లాకులో అదనపు సిబ్బందిని, పరికరాలను సమకూర్చటం జరిగింది. ఇప్పుడు మంచాల సంఖ్య 100నుండి 200లకు పెంచటం జరిగింది. గుణదలలో కొత్త వైద్యశాలను నిర్మించేందుకు ప్లానులు ఎస్టిమేటులు ప్రభుత్వానికి అందినవి. దీని నిర్మాణం ప్రారంభించడానికి 50 వేలు కేటాయించటం జరిగింది. జగ్గయ్యపేటలోని ప్రభుత్వ వైద్యాలయంలో పడకల సంఖ్య 7 నుండి 14 గుకు పెంచి అదనపు సిబ్బందిని నియమించటం జరిగింది. అట్లాగే తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపేట ప్రభుత్వ వైద్యాలయాన్ని 12 పడకల గల ఆసుపత్రి స్థాయికి పెంచాము. నల్గొండ జిల్లాలోని భూంగోర్ వైద్యాలయంలో ఒక అడ వైద్యురాలిని నియమించారు. మరిరలో స్త్రీ వైద్యురాలిని వేసి ప్రసూతి కేంద్రాన్ని తెరువబోతున్నారు."

"అన్ని వైద్యాలయాల సలహా సంఘాలను ఎక్కువగా ప్రజాసేవ చేసే రీతి పునర్నిర్మించాలని మేము తలపెట్టాము" అని ఆరోగ్య శాఖ మంత్రి పేర్కొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధిగా ప్రభుత్వ వైద్యుల సేవ

2 ఏళ్లపాటు చేయాల్సిఉంటుందని వైద్యశాఖమంత్రి శ్రీ శివరామప్రసాద్ వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 12 :

ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న వైద్యాధికారు లందరూ ఇకమీదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెండేళ్లపాటు విధిగా పనిచేయవలసి ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ ఈ వేళ శాసన సభలో ప్రకటించారు.

ఆరోగ్య సర్వే, ప్రణాళిక సంఘం సిఫారు సనుసరించి ప్రతి జిల్లా ఆస్పత్రిలో 250 నుంచి 500 పడకలు, ప్రతి తాలూకా ఆస్పత్రిలో 30 నుంచి 50 పడకలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని కూడా ఆయన చెప్పారు. "ఇది చాలా ఖర్చుతో కూడిన లక్ష్యం అయినప్పటికీ, దశలవారీగా దీనిని సాధించాలని ప్రభుత్వ సంకల్పం ఆరోగ్య శాఖకు రు. 8,58,47000, వైద్య శాఖకు రు. 4,28,42000 కోరుతూ (ప్రతిపాదించిన పద్దులపై మాట్లాడుతూ మంత్రి ఈ సంగతి వెల్లడించారు.

కొందరు వైద్యాధికారులపై ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకోరాదన్న ఆంక్ష విధించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన ఉస్మానియా వైద్యకళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యపరిశోధనకేంద్రాన్ని ప్రారంభించాలన్న ప్రతిపాదన కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్నారు. 1966 జూన్ మాసంలో సుమారు రు 2 కోట్లు ఖర్చుతో నిజామాబాదు వద్ద ప్రాంతీయ వైద్య కళాశాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెల్పారు.

"వైద్య కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య క్రమేపీ పెరగటంతో, అవసరాలకు, లభ్యమయ్యే వైద్యాధికారులకు మధ్యకల అంతరం తమ ఏడు కనీస స్థాయికితగ్గింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరుప్రభుత్వ వైద్య కళాశాలలు, రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఏటా 1,090 మంది విద్యార్థులకు ప్రవేశం లభిస్తుంది. అవసరాలకు, లభ్యమవుతున్న వైద్యాధికారులకు మధ్య ప్రస్తుతంకల కొద్దిపాటి అంతరం కూడా వచ్చే సంవత్సరాంతానికి ఉండదు. ఇన్‌జక్షన్లకు,తదితరమైన వాటికి కావలసిన మందులను సంసిద్ధం చేసేందుకు విశాఖ పట్టణంలోని కింగ్ జార్జి ఆస్పత్రి లోనూ, హైదరాబాదు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలోనూ ఫార్మసీలు ఏర్పాటు అవుతాయి." అని శ్రీ శివరామ ప్రసాద్ తెలియ జేశారు.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో డబ్బు చెల్లించే రోగుల గదుల కోసం నానాటికీ పెరుగుతున్న పత్రిడిని నివారించేందుకు రు 12 లక్షల ఖర్చుతో ఒక నూతన భవనం నిర్మించబడుతుందని మంత్రి చెప్పారు. హైదరాబాదులోని ప్రతాప్‌గిర్జీ కోఠి వద్ద, చెని, ముక్కునూరు జబ్బులకు చికిత్స చేసే ఒక కొత్త ఆస్పత్రి వచ్చే ఏడు ఏర్పాటు కాగల దన్నారు. మహబూబ్ నగర్ లో నూతన జిల్లా ఆస్పత్రిని నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

భాషావిషయమై శాస్త్రితో ఎం.పీ. ల చర్చ

న్యూఢిల్లీ, మార్చి 12 :

మద్రాస్, పుదుచ్చేరి లకు చెందిన 21 మంది పార్లమెంట్ సభ్యులు 'భాషా సమన్వయ' విషయంపై ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కిల్పుకుని, 90 నిముషాలు చర్చలు జరిపారు.

అటు తర్వాత వారు చెప్పిన దానిని బట్టి ఇంగ్లీషు కొనసాగింపుకు చట్టబద్ధమైన హామీ రావడంతో అనవసరమైన జాప్యం ఉండబోదు. ప్రభుత్వం ఈ విషయంలో హిందీ యేతరులకు సంతృప్తి పూర్తిగా ఇవ్వాలని ఆతృత చూపుతున్నట్లు వారికి విశ్వాసం కలిగింది.

మద్రాసు రాష్ట్ర విద్యార్థులను వారు ప్రశాంతంగా ఉండమని కోరుతూ విజ్ఞప్తి చేశారు.

ఉదకమండలంలో పోలీసు కాల్పులు

ఒక వ్యక్తి మరణం; 10మందికి గాయాలు హిందీ వ్యతిరేకోద్యమ ఫలితం

కోయంబత్తూరు, మార్చి 12 :

హిందీ భాషకు వ్యతిరేకంగా ఆందోళన చేసే వారిని అదుపులో పెట్టడానికి ఇక్కడికి దాదాపు 55 మైళ్ళ దూరంలోని ఉదకమండలంలో రెండుచోట్ల పోలీసులు నేడు కాల్పులు జరిపారు. వీటి ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు: పదిమంది గాయపడ్డారు.

ఈ పట్టణంలో మూడు రోజులపాటు రాత్రివేళ కర్ఫ్యూను కూడ విధించారు.

జిల్లాలో పరిస్థితి మెరుగు కావడం దృష్ట్యా ఈ పట్టణంలో ఈ నెల 9వ తేదీన రద్దు చేసిన 144వ సెక్షన్‌ను నేడు మరల అమలు చేసారు. సాయంకాలం నుండి ఉదయం వరకు వచ్చే మూడు రోజులు కర్ఫ్యూను విధించారు.

ఈ అల్లరి ఒక పురపాలక సంఘం హైస్కూలు వద్ద ప్రారంభమైంది. తమ పిల్లలు బడిలోనికి వెళ్లడానికి కొంత మంది తల్లిదండ్రులు తోడుగా వెళ్లగా వారిని సమ్మె చేస్తున్న విద్యార్థులు అటకాయించారు. అక్కడ అప్పటికప్పుడే అనేక మంది విద్యార్థులు ప్రోగయ్యారు. వెంటనే జిల్లా పోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు కొంత మంది పోలీసులతో అక్కడికి వెళ్లి, తరగతులకు హాజరు కావలసినదిగా విద్యార్థులను కోరారు. కాని విద్యార్థులు వీరి మాటలు వినలేదు. తరగతులకు హాజరు కాకుండా ఇతరులను అడ్డగిస్తూన్నారన్న కారణంపై పలువురు విద్యార్థులను పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

గుంపు క్రమంగా చెదిరి పోయింది. కాని మార్కెట్ వద్ద మరల గుమిగూడారు. అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని వారు కోరారు.

ప్రశాంతంగా చెదిరి పోవలసినదిగా గుంపులోని వారికి కలెక్టరుపోలీసు సూపరింటెండెంటు విజ్ఞప్తి చేశారు. కాని గుంపు ఎవరూ కదలలేదు. పరికరాల పోలీసులు బెదరింపడం ప్రారంభించారు. అంత గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జీ చేశారు. సుమారు 15 బాష్పవాయు గొట్టాలను ప్రేల్చారు. గుంపు దౌర్జన్యానికి దిగి, పోలీసులపై రాళ్లు రువ్వారు. అంత పోలీసులు కాల్పులు జరిపారు. దీని ఫలితంగా మార్కెట్‌లో పని చేస్తున్న ఒక మువలివాడు చనిపోయాడు.

తర్వాత గుంపు లోనివారు వివిధ దిశలకూ పారిపోయారు.

ఈ మార్కెట్‌లో మంచి వెళ్లిపోయిన గుంపు మరల మునిసిపల్ హైస్కూలు వద్ద కూడింది. వారక్కడ రాళ్లు రువ్వడం ప్రారంభించారు. వీరిని చెదర గొట్టడానికి మొదట పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. కాని ఫలితం లేనందున మరల కాల్పులు జరిపారు. ఈ కాల్పులకు గురియైన వారి సంఖ్య సరిగా తెలియలేదు.

పరిస్థితిని అదుపులో పెట్టడానికి వెళ్లిన గన్ వద్ద గల సైనికులను రెండు లారీలలో ఉదక మండలం పంపారు.

హిందీ వ్యతిరేకాందోళన సందర్భంగా కోయంబత్తూరులో ఉన్న సైనికులు ప్రత్యేక సాయుధ పోలీసు దళాన్ని కూడ రెండు లారీలలో ఉదకమండలం పంపారు.

సాయంకాలానికి ఉదకమండలంలో పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

వీధులలో అనేక చోట్ల సైనికులను పోలీసులను కవాతు పెట్టారు.

తిరుచినాపల్లిలోని పాల శాలలన్నీ మామూలుగానే పని చేస్తున్నాయి.

—:o:—

రాజ్యసభలో తిరిగి గందరగోళం

కేరళలో మంత్రివర్గ నిర్మాణ సమస్యపై చర్చ నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : కేరళలో కాంగ్రెసేతర ప్రతి పక్షాల సభ్యులు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసే విషయమై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలనే అంశంపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో చర్చ లేవనెత్తడానికి ప్రయత్నించినప్పుడు సభలో తిరిగి కోపోద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

శ్రీ గుప్తా ఇచ్చిన నోటీసును తాను ప్రభుత్వానికి పంపలేదు కావున ఈ సందర్భంలో చర్చను అనుమతించజాలనని సభాధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ తెలియ జేశారు.

శ్రీ గుప్తా ఆ అంశాన్ని లేవనెత్తడానికి పట్టుపట్టగా కాంగ్రెస్ సభ్యులు పెక్కుమంది అడ్డు తగిలారు. వీరు ఇచ్చిన నోటీసును ప్రభుత్వానికి పంపనందున చర్చ ఏ విధంగా అనుమతించ గలనని డాక్టర్ జాకీర్ హుస్సేన్ శ్రీ గుప్తాను ప్రశ్నించారు. తన స్థానంలో కూర్చొనవలసిందని శ్రీ గుప్తాను సభాధ్యక్షుడు పెక్కుసార్లు అడిగారు.

శ్రీ గుప్తా తన కోర్కెను పునరుచ్చరించినప్పుడు. సభ్యులు సభాధ్యక్షుడుని ధిక్కరిస్తున్నారని, శ్రీ మోహన్ ధారియా (కాంగ్రెసు) ధర్మ సందేహం లేవనెత్తి అభ్యంతరం తెలిపారు.

"నన్ను అణచి వేయడానికి ఆ సభ్యుని పంపారని శ్రీ గుప్తా కేకలు పెట్టినట్లు వినిపించింది. దానితో గలభా చెలరేగింది. శ్రీ గుప్తా తన వ్యాఖ్యానాన్ని ఉపసంహరించుకోవాలని శ్రీ చంద్రశేఖర్‌తో సహా పెక్కుమంది సభ్యులు కోరారు.

తనను అణచి వేయడానికి ఆ సభ్యుణ్ణి పంపారని అని అన్నట్లయితే అది పార్లమెంటరీ సంప్రదాయం కాదని, ఆ వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని సభాధ్యక్షుడు, శ్రీ గుప్తాను కోరారు.

అది సభ గౌరవాన్ని తగ్గించేదిగా లేదని డాక్టర్ జాకీర్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. "మనకున్న గౌరవాన్ని కాపాడుకుందాము" అంటూ అన్నారు.

శ్రీ గుప్తా ఆ పదాన్ని ఉపసంహరించుకోవాలని పలువురు సభ్యులు కేకలు పెట్టగా, ఆయన ఆ పదాన్ని ఉపసంహరించుకొన్నారు.

అన్ని పార్టీలకు కేరళ గవర్నర్ ఆహ్వానం

మంత్రివర్గం ఏర్పాటుపై 16వ తేదీన చర్చ

(తిరువేంద్రం, మార్చి 12 :

రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటుకుగల అవకాశాలను చర్చించేందుకు ఈ నెల 16 వ తేదీన తమను కలిసికొనవలసినదిగా కేరళలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులకూ గవర్నర్ శ్రీ వి. వి గిరి ఆహ్వానాలు పంపారు.

గవర్నరు ఇప్పుడు మద్రాసులో ఉన్నారు. ఆయన 15వ తేదీన ఇక్కడికి తిరిగి వస్తారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహాం, ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ కె. చంద్రశేఖర్, కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. జార్జి, శాసన సభలో ముస్లింలీగు పక్ష నాయకుడు శ్రీ పి. ఎం. అహ్మద్‌కుటిక్కాశీలకు గవర్నరు ఆహ్వానాలు పంపారు.

16వ తేదీన గవర్నరును మొదట శ్రీ నంబూద్రిపాద్ కలిసి కొంటారు.

133 సభ్యులు గల కేరళ శాసన సభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి. అతివాద కమ్యూనిస్టులు 40, కాంగ్రెస్ 36, కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ 23 ఎస్. ఎస్. పి. 13, ముస్లింలీగ్, 6 మితవాద కమ్యూనిస్టులు 3, స్వతంత్రులు 1, కె. టి. పి. 1, ఇండిపెండెంట్స్ 10 (వీరిలో 5 గురికి ముస్లింలీగు మద్దతు ఉంది.

గవర్నర్‌కు నంబూద్రిపాద్ జవాబు

తమ నాయకుని ఎన్నుకునేందుకు అతివాద కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు ఈ నెల 15వ తేదీన త్రివేంద్రంలో సమావేశం కానున్నారని గవర్నర్ పంపిన ఆహ్వానానికి శ్రీ నంబూద్రిపాద్ జవాబు పంపారు.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు వీలుగా ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న తమ పార్టీ 29 మంది శాసన సభ్యులను తగు ఏర్పాటు చేయవలసినదిగా కూడా ఆయన గవర్నరును కోరారు.

ఈ సమావేశంలో ఎన్నికయ్యే తమ పార్టీ నాయకుడు గవర్నరును 16వ తేదీ ఉదయం 8—30 గంటలకు కలిసికోగలరని ఆయన తెలిపారు.



న్యూఢిల్లీ కొ ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో అధ్యక్షులు శ్రీ ఇ. బాల వీరరాఘవయ్యతో కేంద్ర ఎదువుల ప్రణాళిక సంఘం సభ్యులు తీసుకున్న ఫొటో. వి. శివరామన్ (కమిటీ సభ్యులు), ఎం. సుబ్రహ్మణ్యం (కార్యదర్శి), డి. వి. రెడ్డి (ఆంధ్ర వ్యవసాయశాఖ డైరెక్టరు) జె. సి. భట్టాచార్జి, ఎం. ఎం. కె. వాయర్, వజీరుద్దీన్ యం. ఎ. కరీం.

బందిపోటు దొంగల ముఠాసభ్యుడు హత్యానంతరం ప్రకటన

[illegible], మార్చి 10 : బందరు సబ్జైలులో కలరా వ్యాధి సోకినందున ఉరి వేయబడిన 8మంది లో 5 మంది చనిపోయినవారు 1 మంగేసని మునిసిపల్ చైర్మన్ డా. సుబ్బారావు నేడు అధికారపూర్వకంగా ప్రకటించారు.

పట్టణవాసుల్లో ఈ వ్యాధి సోకినవారు 41 మందని, ఇందులో 5 గురు చనిపోయినట్లు వీరు తెలియజేశారు. (స్వ. వి.)

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా [లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆక్టు, 1956 చే స్థాపింపబడినది]

హైదరాబాదు డివిజనల్ ఆఫీసు

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ యెక్కిలి సుబ్బరామయ్య, కమిషన్ మర్చంట్, మార్కాపూర్, వారి జీవితముపై జారీ చేయబడిన 12601627 నెంబరు పాలసీ ధరపోయినట్లు నోటీసు వచ్చినందున, ఈ ప్రకటన తేది లగాయతు ఒక నెలలోగా మాకు ఎట్టి అక్షేపణలు రానియెడల డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

హైదరాబాదు 13—3—1965 } (సం) బి. రాము డివిజనల్ మేనేజర్.

జవహరిలాల్ నెహ్రూ మెడికల్ కాలేజి, బెల్గాం.

ఎం. బి. బి. ఎస్. కోర్సులో చేరుటకు అనుకూలముగా జూన్ 1965 లో ప్రారంభమగు బి. ఎస్‌సి. పాలు I కోర్సులో గల కొన్ని ఖాళీలు భర్తీ చేయబడవలెను. ప్రవేశమునకై నిబంధనల కొరకై స్వంత చిరునామా గలిగి 0-25 పైసల తపాలబిళ్లు అంటించిన కవరును పంపి పొందవచ్చును.

బెల్గాం, 4—3—65 } వి. వి. తేర్గుమెని, చైర్మన్ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, కె.ఎల్.ఇ.సొసైటి.

ఆంధ్ర ప్రదేశ్ హెచ్. ఆర్ & సి. ఇ (పరిపాలనశాఖ) కమిషనరు వారి కార్యాలయము - హైదరాబాద్ - 29

నోటీసు దరఖాస్తు నెం. M. A. 6/65—C3 —తేది 21— —65.

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థ చట్టము 19 ఆఫ్ 1951లోని సెక్షను 35 (1) క్రమబద్ధీకరించి నోటీసు

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలుకా, తిరుపతి టౌన్‌కు చెందిన టి. టి. దేవస్థానముల ఎస్టేట్స్ ఆఫీసరు వారు, తక్కింది షెడ్యూలు వివరించిన మరియు సర్వే నెం. 588—A లోని ఎ. 1105—92 సెం. భూమిలో ఎ 1 గు 16 సెం భూమిని, ఇదివరకే సొసైటీకి లీజు ఇవ్వబడిన 8 ఎకరముల భూమిని ఆనుకొని యున్నదానిని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమునకు ఎకరంబుకటికి సంవత్సరమునకు రు. 1/—వంతున 99 సంవత్సరములకు నామినల్ రెంటుక్రింద, తిరుపతిలోఇతర విద్యా సంస్థలకు ఇవ్వబడినట్లు, లీజు కిచ్చుటకుగాను అనుమతి కోరుచు దరఖాస్తు దాఖలు చేసియున్నారు. ఈ వ్యవహారములో ఆసక్తి గల వ్యక్తులకు, తమ అక్షేపణలను, సలహాలను వ్రాతమూలకముగా పై కార్యాలయమునకు 25—3—65 తేదిలోగా చేరునట్లు పంపవలయునని ఈ నోటీసుద్వారా తెలియ చేయ బడుచున్నది.

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారము యొక్క తరహా : టి. టి. దేవస్థానములకు చెందిన సర్వే నెం. 588—Aలో ఎ 18—36 సెం. భూమిని చట్టము 35 (1) సెక్షను క్రింద కేంద్రీయ సంస్కృత విద్యాపీఠము, తిరుపతికి 99 సంవత్సరములకు లీజున కివ్వుట.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తులయొక్క సరియైన వివరములు అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము, వగైరాలున్ను, మునిసిపాలిటీ హద్దులలో గాని లేక మద్రాసు సిటీ హద్దులలో మన్ను యిడుట వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా :

గ్రామము	స. నెం.	విస్తీర్ణము	సరిహద్దులు.
తిరుపతి	588 A	105 92 సెం. లో ఎ. 18—36 సెంట్లు	ఉత్తరం : రుయా హాస్పిటలుకు మరియు మెడికల్ కాలేజికి ఇవ్వ దలచిన టి. టి. దేవస్థానముల భూమి. తూర్పు : స. నెం. 949, ప్రభుత్వ అన్ అసెస్డ్‌వేస్ పడమర&దక్షిణం : టి. టి. దేవస్థానముల భూమి స. నెం. 588—A.

(సి) పై వ్యవహారము అమ్మకమే నచో రాగల సుమారు అద్దె : ఎకరం ఒకటికి సంవత్సరమునకు రు/1 —

హెచ్. ఆర్ & సి.ఇ. (పరిపాలన) శాఖ, హైదరాబాదు. } (సం) జి. నారాయణశెట్టి, కమిషనరు.

ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్ & సి. ఇ. (పరిపాలనశాఖ) కమిషనరు వారి కార్యాలయము హైదరాబాద్ - 29

నోటీసు దరఖాస్తు నెం. M A. /65 C 3— తేది 21—2—65

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టము 19 ఆఫ్ 1951లోని సెక్షను 29 1 నిబంధనలనుసరించి నోటీసు,

అనంతపూర్ జిల్లా, ఉరవకొండ తాలుకా, ఉరవకొండ గ్రామం, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయపు ట్రస్టు, అనంతపూర్ జిల్లా ఉరవకొండ పంచాయతీ పరిధియార్డు నెం. 3 లోని డోర్ నెం. 548 మరియు 496లో గల గృహమునుమరియు ఈ క్రింది షెడ్యూలులో వివరింపబడిన దానిని చట్టములోని సెక్షను 29 (1) క్రింద బహిరంగవేలములో విక్రయించుటకు ఉత్తర్వులు కోరుచు దరఖాస్తు దాఖల చేసియున్నారు. ఈ విషయంలోఆసక్తిగల వ్యక్తులకు, తమ అక్షేపణలను, సలహాలను వ్రాతమూలకముగా 5—4—65తేదీలోగా పై కార్యాలయమునకు చేరునటు పంపవలయునని ఈ నోటీసుద్వారా ఇందుమూలమున తెలియజేయబడుచున్నది.

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారము యొక్క తరహా : చట్టములోని 29 (1) సెక్షను క్రింద ఉరవకొండ వార్డు నెం. 3 లోని దేవాలయమునకు చెందిన డోర్ నెం. 548 మరియు 496 గృహమును బహిరంగ వేలములో విక్రయించుట.

బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తుల యొక్క సరియైన వివరములు, అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము, వగైరాలున్ను, మునిసిపాలిటీ హద్దులలోగాని లేక మద్రాసు సిటీ హద్దులలోనున్న యెడల వార్డు నెంబర్ ఇంటి నెంబర్ వగైరా :

గ్రామము	వార్డు నెం	డోర్ నెంబర్లు	సరిహద్దులు
ఉరవకొండ	3	548 మరియు 496	తూర్పు : పబ్లిక్ రోడ్ పడమర : శ్రీ బి. వీరభద్రప్పఇల్లు. ఉత్తరం : శ్రీ అబ్దుల్ అజీజ్ ఇల్లు. దక్షిణం : రోడ్డు.

(సి) పై వ్యవహారము అమ్మకమే నచో రాగల సుమారు మొత్తము : రు 12,000/—

హెచ్. ఆర్ & సి.ఇ. (పరిపాలన) శాఖ, హైదరాబాదు. } (సం) జి. నారాయణశెట్టి, కమిషనరు.



ఈ నెల 4 వ తేదీన హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ పోరాట వీరుల, గరిమ, వసంత గృహ మేనేజర్ల సంఘ 7 వ వార్షికోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో శ్రీమతి టి. ఎస్. పద్మావతి, సంఘాధ్యక్షులు వేముల కుమారయ్య, సెక్రటరీ పి. కృష్ణ, బి. అర్ కె. శాస్త్రి, ఖాదీబోర్డు అధ్యక్షులు ఎ. భగవంతరావు మొదలైనవారు ఈ చిత్రంలో వున్నారు.

* * ఆకాశవాణి * *

ఆదివారం మార్చి 14

హైదరాబాద్ ఎ

405.4 మీ

ఉ : 6. 30 కార్యక్రమ వివరణ 6. 45 భక్తిరంజని 6. 55 సూక్తి ముక్తావళి 7. 15 సంకీర్తనం 7. 30 అమరవాణి 7. 45 తుమ్రీ 8. 15 లలిత సంగీతం 8. 30 మరాటీ శ్రోతలకు 9. 00 బచ్చోంకేలియే 9. 30 కన్నడ శ్రోతలకు 10. 00 సర్కం.

మ : 12. 30 చిత్ర జగత్ 1. 00 రంగవల్లి 1. 40 హిం. వా 2. 00 ప్రాదేశిక సుగం సంగీత్ 2. 10 ఉ. వా 2. 20 బాలవిహారం 3. 00 నాటిక.

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 వస్తుతాంశం 6. 20 బి వలె 7. 15 బి వలె 7. 30 నగరవాణి 8. 10 విరామ సంగీతం 8. 45 ప్రసంగం 9. 15 ఉ. వా 9. 30 తుమ్రీ, ద్రాద్ర 10. 35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడప : 265.5 మీ

విశాఖపట్నం : 322.6 మీ

సా : 6. 00 నుండి రా : 9. 30 వరకు

ఉ : 6. 30 ఎ వలె 8. 00 ఎ వలె 8. 30 ఎబయలక్ష్మి రమణన్.

మ : 12. 30 ఎ వలె 2. 10 వయోలిన్ 2. 20 ఎ వలె.

సా : 6. 00 ఎ వలె 6. 20 గ్రామస్థుల కార్యక్రమం 7. 15 గ్రామస్థుల కార్యక్రమం 7. 30 వాద్యగోష్ఠి 8. 00 ఎ వలె 9. 30 సంగీతామృతం 10. 35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6. 30 ప్రసార విశేషాలు 6. 45 భక్తిరంజని 6. 55 సూక్తి ముక్తావళి 7. 15 సంగీత శిక్షణ 7. 30 అమరవాణి 7. 45 సుబద్ర సంగీత్ 8. 15 ప్రాంజలి

మ : 12. 30 క్లారినెట్ 1. 00 రంగవల్లి 1. 40 హిం. వా 3. 00 బాలబిల్లి

సా : 5. 30 స్థానిక ప్రకటనలు 6. 15 వస్తుతాంశం 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమం 7. 30 ఫిల్మ్ సంగీతం 9. 25 విరామ సంగీతం 9. 45 లలిత సంగీతం 10. 00 క్లారినెట్ 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ

416.7 మీ

ఉ : 6. 45 మంగళగానం 6. 55 అరుళ్ వాక్కు 7. 15 త. వా 7. 30 చిత్రగానం 8. 15 శీర్కాళి ఎస్. గోవిందరాజన్

మ : 12. 30 తీర్థనమాల 1. 00 భయాల్ 1. 30 గానమంజరి 1. 40 హిం. వా 1. 50 గీతమంజరి 2. 00 త. వా 2. 10 మెల్లిసై 3. 00 సమంగళి

సా : 5. 30 వి. ఆర్. అలమేలు 6. 05 ప్రాంతీయ సెయిదిగల్ 6. 20 గ్రామస్థులకు 7. 15 త. వా 7. 30 వీణ 9. 30 ఉర్దూ స్కాల్ 9. 45 లాల్గుడి జయరామన్ 10. 00 భక్తిపాటలు 10. 30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి

ఉ : 6. 45 ఎ వలె 7. 15 సంగీత మంజరి 7. 30 వయోలిన్ 8. 15 ఎ వలె

మ : 10. 45 ఆటవిడుపు 11. 30 కళారంగం 12. 00 హుమళి 12. 30 సూర్యకాంతి 1. 00 వాద్య గోష్ఠి 1. 40 గీతమంజరి 2. 00 మధురగీతం 2. 10 పాప మలర్

సా : 5. 30 పాశ్చాత్య సంగీతం 6. 05 ఎ వలె 6. 20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6. 35 వి. ఆర్. అలమేలు 7. 15 క్లారినెట్ 7. 45 ఎ వలె 8. 30 వీణ 9. 30 పాశ్చాత్య సంగీతం 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాస్ మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, మార్చి 12:

వెండి కిలోగ్రాం	రు. 276 -00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.80

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెక్టి రు. 215—00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాములు

బోల్డు సుపీరియర్ కోడైపట్టాణి	రు. 88—00

ఇసుదం

100 కిలోగ్రాములు

తిరువత్తూరు	రు. 190—00

బొబ్బరినూనె

క్రిల్డన్ ఎం. ఎస్.	రు. 59—50
ఆరోస్	రు. 58—75
రాజా	రు. 58—75

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాములు బస్తా రు. 36.00

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 12: కె. జయ. ఎక్స్‌పోర్టు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	65—71
2. పసి జొన్నలు	57—59
3. ఎర్ర జొన్నలు	54—57
4. వరిబియ్యం	130—132
5. కందులు	80 82
6. ఎర్రకందులు (చిన్నవి)	65 -72
7. పెసలు	70.80
8. మినుములు	60—65
9. అలసెలు	
10 శనగలు	94—100
11 ఉలవలు	50—51
12 బెల్లము	39-50
13 మిరప	160—206
14 చింతపండు	110—130
15 ఉల్లిగడ్డ	11—14.75
16 గోధుమలు	90—95
17 ఎర్రగోధుమలు	80—83
18 మక్కజొన్నలు	70—62
19 కుసుమలు	55—59
20 నువ్వులు	140—180
21 ఆలతి పలుకు చిన్నది	94—103
22 ఆలతి పువ్వు పెద్దది	130—132
23 ఆముదాలు	70—73
24 పత్తి గింజలు	51—52
25 మంచినూనె	
26 పెద కందివప్పు	108—110
27 చిన్న కందివప్పు	95—100
28 మునవప్పు	80—86
29 పెసరవప్పు	100—110
30 శనగవప్పు	121—125
31 నిరిశనగవప్పు	110—00
32 లంకవప్పు	
33 ధనియాలు	125—165
34 ఆలతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 12: నుమ్రదా రామవులుగారి వంద్యయ్య, వెండి బంగారం, సరికాలు, సిరియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు. 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 268
2. వెండి 10 గ్రాములు	రు. 2—75

బొంబాయిలో మూడవ టెస్టు పోటీ ప్రారంభం

టీ వేళకు న్యూజిలాండ్‌కు 165 పరుగులు

బొంబాయి, మార్చి 12: న్యూజిలాండ్ భారతల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు మొదటి రోజున న్యూజిలాండ్ జట్టు భోజన విరామ సమయానికి రెండు వికెట్లు నష్టానికి 87 పరుగులు చేసింది. న్యూజిలాండ్ జట్టు టాస్ గెలుచుకొని ఆట ప్రారంభించింది. 31 పరుగులకే న్యూజిలాండ్ జట్టులో రెండు వికెట్లు పతన మయినవి. అయితే భోజన విరామ సమయానికి 87 పరుగులు చేసింది.

బ్యాటింగ్ ప్రారంభించిన డౌలింగ్ లంచ్ సమయానికి 47 పరుగులు చేశారు. డౌలింగ్, మోర్గాన్‌కలసి ఒక గంటలో 56 పరుగులు చేశారు. కాంగ్‌డన్, సింక్లెయిర్‌లను దేశాయి ఔటు చేశారు. దేశాయి బాగా బౌలు చేశారు.

లంచ్ సమయానికి న్యూజిలాండ్ జట్టు స్కోరు వివరాలు : డౌలింగ్ 47, కాంగ్‌డన్ 13, సింక్లెయిర్ 9, మోర్గాన్ 25, ఎక్స్ట్రాలు మూడు. రెండు వికెట్లు పతన మయినవి.

డౌలింగ్, మోర్గాన్ బ్యాంటింగ్ చేస్తున్నారు. ఆట ప్రారంభానికి మంచు ఇంకా వున్నందున అయిదు వేల మంది ప్రేక్షకులు మాత్రమే ఆటను తిలకిస్తున్నారు.

న్యూజిలాండ్ జట్టు ఆటగాండ్ల పేర్లు : జె. ఆర్. రీడ్ (కెప్టెన్), యూలే, మోర్ట్, సింక్లెయిర్, కాంగ్‌డన్, మోర్గన్, డౌలింగ్, వార్డ్, పోల్లార్డ్, వట్ క్లిక్ కీపర్, 12 వ ఆటగాడు జార్విస్.

భారత్ జట్టు ఆటగాండ్ల పేర్లు : పటౌడినవాబ్ (కెప్టెన్) ఇంజనీర్, బోర్డే, నడకర్ని, ఎం. ఎల్. జయసింహా, వజ్రేకొయి, దురాని హనుమంతసింగ్, దేశాయి, ఎస్. వెంకటరాఘవన్, బి. ఎస్. చంద్రశేఖర్, 12 వ ఆటగాడు మూర్తి.

ప్రస్తుతం జరుగుతున్న టెస్ట్ పోటీలో న్యూజిలాండ్ జట్టు టాస్ గెలుచుకోవడం ఇది రెండవసారి.

ఈ టెస్ట్ పోటీ నాలుగురోజులు జరుగుతుంది. కాంగ్‌డన్ 13 పరుగులుచేసి దేశాయి చేతితో ఔటయ్యారు. తర్వాత సింక్లెయిర్ ఔటయ్యారు. డౌలింగ్ బ్యాటింగ్ ప్రతిభవంతగా వుంది. మొదటి గంటలో న్యూజిలాండ్ 31 పరుగులు మాత్రమే చేసింది. లంచ్ సమయానికి డౌలింగ్ 47 (ఆరుఫోర్లు) మోర్గన్ 25 (అయిదుఫోర్లు) పరుగులు చేశారు.

టీవేళకు న్యూజిలాండ్‌జట్టు మూడు వికెట్లు నష్టానికి 165 పరుగులు చేసింది. డౌలింగ్ (77) మోర్గన్ (71)

విజయవాడ వార్తలు :

హోటళ్లకు పాలసప్లయి రేటు తగాదా రాజీయత్నం

విజయవాడ హోటళ్లకు పాల సప్లయి చేసే రేట్ల విషయంలో పాల సప్లయి దార్లకు హోటలు యజమానులకు వచ్చిన తగాదా పరిష్కరించటానికి 16—3—65 తేదీన ఉభయ (పతినిధుల సంయుక్త సమావేశం జరపడానికి నిర్ణయం జరిగింది. ఉభయులకు అంగీకారము కుదిరే (ప్రయత్న ఈ సమావేశంలో చేస్తారు. అంతదాకా హోటళ్లకు పాలు సప్లయి చేస్తూ ఉండటానికి సప్లయిదార్లు నిశ్చయించారు.

* * *

హోటల్ కార్మికుల సభలో నేరుగా పని జరకుండా పేరం బుజాపు కాక ముందే కార్మికులను సస్పెండు చేయటం కాని డిస్మిస్ చేయటంకాని జరగరాదని, ఏ యజమాని అయినా కార్మికుని సస్పెండ్ చేయదలచినా లేదా తొలగించినా అదే స్థలములో అదే వ్యాపారం జరగనప్పుడు పాత కార్మికునికే ఉద్యోగం ఇవ్వాలని కార్మికులకు జీతపు స్కేళ్లు పెంచాలని తీర్మానించారు. కొత్త సంవత్సరానికి శ్రీ వి. సుబ్బారెడ్డిరావు అధ్యక్షులుగను శ్రీయుతులు వి. లక్ష్మీనారాయణ టి. కె. రాజగోపాల్ ఉపాధ్యక్షులుగను, శ్రీ ఎం.ఆర్.వి. రమణ కార్యదర్శిగను శ్రీయుతులు కె. చంద్రశేఖర్ వి. రావు సంయుక్త కార్యదర్శులుగను శ్రీ టి.వెంకటేశ్వరరావు కోశాధికారిగను ఎన్నికైనారు. 13 గురితో కార్య నిర్వాహకవర్గం ఏర్పాటయింది.

* * *

మునిసిపల్ స్టాఫ్ యూనియన్ వారు చైర్మన్ ఖుద్దూస్ గౌరవార్థం తేనీటి విందు చేశారు. కమీషనర్ శ్రీ బి. రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు టి. సాంబశివరావు, డి. వెంకటేశ్వరరావు శ్రీ ఖుదూస్ గుణగణాలను (ప్రతిభా విశేషాన్ని (ప్రసంగిస్తూ (ప్రసంగించారు. శ్రీ గుప్త వందన సమర్పణ చేశారు.

సదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యాన గ్యాంగుమెన్ల సమావేశం జరిగింది. శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. ఎ. కె. చైతన్య కార్మికుల (శేయస్సుకై అఖిలభారత రైల్వే మెన్ ఫెడరేషన్ చేయుచున్న కృషి 20 వ తేదీన రైల్వేబోర్డులో జరిగే చర్చల విషయం (ప్రసంగించారు. ఇ. ఎల్. ఆర్. కార్మికులను తగ్గించినందులకు అనుమతి (ప్రకటిస్తూ తీర్మానించారు. వర్మి సెంటు గ్యాంగు మెన్ సెలక్షన్లు మైంటెనెన్సులో చేయుచున్న వారిచే సెలెక్టు చేయాలని, ఇ. ఎల్. ఆర్. మస్టర్లు సీనియారిటీ (ప్రకారం ఉంచాలని, బ్లాక్ డవున్ గ్యాంగును (ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

సభలు - సమావేశాలు

13 వ తేదీన హనుమంతరాయ (గంథాలయంలో నటరాజ ఎమెచ్యూర్సు ఆర్టు థియేటర్ గుంటూరు వారు విశ్వకవి రవీంద్రుడు రచించిన 'కాబూలీవాలా'ను 'రాంజీ' చేసిన తెనుగు నాటకీకరణను (ప్రదర్శిస్తారు.

ఈ సందర్భంలో ఆరోజు రాత్రి శ్రీగన్నిపెట్టి వెంకటేశ్వరరావుకు సన్మానం జరుగుతుంది.

* * *

గవర్నమెంటు పాలిటెక్నిక్ వార్షికోత్సవ క్రీడా దినోత్సవం 13—3—65 తేదీన జరుగుతుంది.

జిల్లాకలెక్టరు శ్రీ అంజద్ అలీఖాన్ అధ్యక్షత వహిస్తారు.

* * *

విజయవాడ చిన్న పిల్లలు—కుటీర పరిశ్రమల సంఘ సర్వ సభ్య సమావేశం ఈ నెల 14 వ తేదీ ఉదయం 9 గంటలకు కొత్త పేటలోని జనతా మెటల్ ఇండస్ట్రీస్ పిల్లల్ హాలులో జరుగుతుంది.

అడ్రసు కావలెను

డాక్టరు ఓ. వి. వి. ఆర్ బి.ఎ. ఆయుర్వేదము, గంతవైద్యశాల గుంటూరు నుండి లిస్టులు గోడ్డు, బాటూపూకాంపేటి ఎదురుగా ఎకా బిల్డింగు, గాంధినగరము, విజయవాడ-3 కు మారుపడెను. సలహాలు : ఉ॥ 9 గం॥ నుండి 12 గంటలవరకు, సా॥ 4 గం. నుండి 7 గం వరకు.

కావలెను

చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల లోని ముఖ్య (పదేశములన్నింటిలో మా పక్కపాడి ఆగరు బత్తీలు వగైరాలు విక్రయించుటకు విరామ కాలములో పనిచేయగల (ప్రతినిధులు కావలెను. ఆసక్తి గలవారు మా క్రింది చిరునామాకు (వాయగోరడమైనది. మెనర్స్ మూర్తి ఏజన్సీస్, 15/255, రాజాజీ వీధి, పాతబస్టాండ్ అనంతపూరు.

చెరుకూరు గ్రామ పంచాయతి తెండిరు నోటీసు

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా చెరుకూరు గ్రామ పంచాయతీకి మా దిగువ వుదహరించిన అయిటములు సప్లై చేయుటకు 25—3—65 సాయంకాలము 3 గంటలలోగా మా పంచాయతి కార్యనిర్వహణాధికారి గారికి బేరునట్లు, సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు అదే రోజు సాయంకాలము 4 గంటలకు కార్యనిర్వహణాధికారి గారిచే టెండరుదార్ల సమక్షమున తెరువబడును. నిర్ణయింపబడిన ధరపాటు సొమ్ము చెల్లించి సదరు రశీదును జతపర్చునూ టెండరు దాఖలు చేయవలెను. తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలో తెలిసికొనవచ్చును.

అయిటము	ధరపాటు
1. 1965—66 సంవత్సరమునకు స్టేషనరీ సామాన్లు సప్లయిచేయుట	రు. 50 —లు.
2. "పంచాయతీపార్కు, చెరుకూరు" అనే స్టేనుబోర్డు.	రు. 30 —లు.

గ్రామపంచాయతీ, చెరుకూరు. } (సం) కె.వి. రామయ్య, కార్యనిర్వహణాధికారి.

చర్మవ్యాధులచే బాధపడువారికి

-: ముఖ్య విజ్ఞప్తి :-

మా (ప్రధాన వైద్యులు

ఆర్. శంకర నారాయణ B.A.B.L. (ప్రఖ్యాత సిద్ధవైద్యులు, చర్మవ్యాధుల నిపుణులు మా క్రింది కేంద్రములకు వచ్చినారు. తామర, తెల్లమచ్చలు, బీజము, సెగలు వగైరా వ్యాధులు గలవారు వారినిసంప్రదించి, బాధనుండి ముక్తులగండి.

గూడూరు : 14—3—65 ఉ. 9 నుండి మ. 12 గంటలవరకు మాడర్న్ కాఫీ.

నెల్లూరు : 14—3—65 సా. 5 నుండి రాత్రి 8 గంటలవరకు కోమల విలాస్.

కావలి : 15—3—65 ఉ. 9 నుండి మ. 12 గంటలవరకు మజెస్ కాఫీ.

ఒంగోలు : 15—3—65 సా. 5 నుండి రాత్రి 8 గంటలవరకు కొచిన్ కాఫీ.

చీరాల : 16—3—65 ఉ. 9 నుండి మ. 12 గంటల వరకు ఉడిపి లాడ్జి.

బాపట్ల : 16—3—65 సా. 5 నుండి రాత్రి 8 గంటల వరకు ఉడిపి లాడ్జి.

తెనాలి : 17—3—65 ఉ. 9 నుండి మ. 12 గంటలవరకు కన్యకా పరమేశ్వరి ధర్మశాల.

గుంటూరు: 17—3—65 సా. 5 నుండి రాత్రి 8గంటలవరకు ఉడిపి(శీకృష్ణలవన్.

బెజవాడ : 18—3—65 ఉ. 9 నుండి 12 వరకు& మ. 2 నుండి సా. 5 వరకు (ఉదయం,సాయంత్రం) మాడరన్ కాఫీ.

మచిలీపట్నం : 19—3—65 ఉ. 9 నుండి 12 వరకు& మ. 2 నుండి సా. 5 వరకు (ఉదయం సాయంత్రం) ఇందిరా భవన్

హైదరాబాదు : 20—3—65 ఉ.9 నుండి 12 వరకు& మ. 2 నుండి సా. 5 వరకు (ఉదయం సాయంత్రం) తాజమహల్ హోటల్, కింగ్‌కోటీ.

ANANDA VAIDYASALAI-PALNI (s. i.)

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 11

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission *may remit* fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 P (Rs. 1.87 P for Scheduled Castes and Scheduled Tribes) 12th April, 1965 (26th April, 1965 for applicants from abroad).

Post at S. No. 3 permanent. Four Posts at S. No. 4 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1, 5, 6 and 9 temporary but likely to be made permanent. Posts at S. Nos. 7 and 12 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 8, 10, 11, 13 and seventeen posts at S. No. 4 temporary but likely to continue.

Posts at S. No. 12 reserved for Scheduled Castes/Scheduled Tribes; Posts at S. Nos. 8 and 13, *fortyfour posts at S. No. 1,* five posts at S. No. 4 and sixteen posts at S. No. 7 *reserved for Scheduled Castes;* seventeen posts at S. No. 1, two posts at S. No. 4, and six posts at S. No. 7 reserved for Scheduled Tribes; *if such suitable candidates available;* otherwise treated as unreserved. Post at S. No. 11 reserved for Scheduled Castes, *who alone need apply.*

1. ***THREE HUNDRED AND FIFTY POSTS IN CATEGORY 'E' OF CENTRAL HEALTH SERVICE.*** Pay Rs. 325—25—500—30—590—EB—30—800 *plus* non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 30 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or *the Second Schedule or Part II of the* Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Two years' experience as House Surgeon or in private practice or in Public Health.

2. **ONE MEDICAL OFFICER (ANAESTHETIST), V.M. HOSPITAL, AGARTALA, MINISTRY OF HEALTH.** Pay Rs. 425—25—450—30—600—35—705— EB—35—950 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 35 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Anaesthesiology, e.g., F.F.A.R. C.S., R.C.P. & S. (Eng.), D.A. of an Indian University. (iii) Three years' standing in the profession in a responsible position connected with the speciality in case of persons possessing post-graduate degree in Anaesthesiology and five years' standing in the profession with three years' experience in a responsible position connected with the speciality in case of post-graduate diploma holders.

3. **ONE LECTURER IN ENGINEERING & SURVEYING, FOREST RESEARCH INSTITUTE AND COLLEGES, DEHRA DUN, MINISTRY OF FOOD & AGRICULTURE.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years & below. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised University, or equivalent. (ii) About five years' experience in the field of Civil Engineering including some teaching experience in the field.

4. **TWENTY-ONE ASSISTANT DEVELOPMENT OFFICERS (ENGINEERING), DIRECTORATE GENERAL OF TECHNICAL DEVELOPMENT, MINISTRY OF INDUSTRY AND SUPPLY.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 30 years & blow. Qualifications essential (i) A degree from a recognised University/Institute in Mechanical/Electrical/Electronics/Metallurgical Engineering, or equivalent. (ii) Adequate experience in workshop of repute or a steel work or in plant manufacture/repair establishment or in Machine tool. (Not essentially required in case of candidates with Metallurgical Engineering qualifications).

5. **THREE SENIOR SCIENTIFIC OFFICERS (MECHANICAL ENGINEERING), GRADE II, FOR INSTRUMENTS RESEARCH & DEVELOPMENT ESTABLISHMENT, DEHRA DUN, MINISTRY OF DEFENCE.** Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class Degree in Mechanical Engineering from a recognised University, or equivalent. (ii) About two years' practical experience in general workshop technology, precision engineering (light and not heavy Mechanical Engineering) or instrument engineering.

6. **ONE SENIOR SCIENTIFIC OFFICER (ELECTRONICS), GRADE II, FOR INSTRUMENTS RESEARCH & DEVEL

చిత్తూరునుంచి రాజధానికి త్వరలోసరాసరి రోడ్డురవాణా

మంత్రి గురుమూర్తి ప్రకటన: రవాణా పద్దులకు శాసనసభ ఆమోదం

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాదు, మార్చి 12:

చిత్తూరు-హైదరాబాదుల మధ్య త్వరలో సరాసరి రోడ్డు రవాణా సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకొనటం జరుగుతున్నదనీ, క్రమేపి విశాఖపట్టణం, శ్రీకాకుళం ఎట్టి కాలకు కూడా రాష్ట్ర రాజధానీ నగరంతో ఈ సదుపాయాలు ఏర్పడగలవనీ కార్మిక, రవాణా శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈవేళ శాసనసభలో ప్రకటించారు.

కార్మిక ఉపాధి కల్పన శాఖ పద్దులపైన, వాహనాలమీద పన్నులు పద్దుపైన జరిగిన చర్చకు ప్రత్యుత్తర మిస్తూ ఆయన ఈ సంగతి తెలియజేశారు.

మంత్రి ప్రత్యుత్తరం ఇచ్చిన మీదట పద్దులు, కార్మిక, ఉపాధి కల్పన శాఖ పద్దు క్రింద రు 1,04,94,000, వాహనాల మీద పన్నులు పద్దు క్రింద రు 14,95,000 మంజూరు చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించారు. ప్రతిపక్షం ప్రతిపాదించిన కోత తీర్మానాలన్నిటినీ సభవారు తిరస్కరించారు.

మంత్రి శ్రీ గురుమూర్తి ఈ పద్దులపైన జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ, జాతీయం చేయబడిన రవాణా వ్యవస్థ విస్తరణ సామర్థ్యాన్ని అధి వృద్ధి పరచేందుకు, ప్రభుత్వం, రోడ్డు రవాణా సంస్థ శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రోడ్డు రవాణా సంస్థ మాతృ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు సారథ్య ఆలోచనలు కల వ్యక్తి అనీ, ఆయన పర్యవేక్షణలో పరిస్థితులు అభివృద్ధి చెందగలవని నమ్మవచ్చునని అన్నారు.

మొత్తంగా చూచినట్లయితే రోడ్డు రవాణా సంస్థ ప్రజలకు గొప్ప సేవ చేస్తోందని చెప్పవచ్చునని, ఆదినుంచి ఇప్పటివరకూ అది సాధించిన అభివృద్ధిని పరిశీలించినట్లయితే, తమ వాదాన్ని నిరూపించగల సాక్ష్యం పుష్కలంగా అభిస్తుందనీ చెప్పారు. రాష్ట్రరాజధానికి ఇప్పుడు 17 జిల్లా కేంద్రాలతో సరాసరి రోడ్డు రవాణా సదుపాయాలు కలవని ఆయన తెలియజేశారు.

"1964-65 సంవత్సరాంతానికి రోడ్డు రవాణాసంస్థలో రు 13.12 కోట్లు పెట్టుబడి పెట్టడం జరిగింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా ఉంది. రాజడి పన్ను క్రింద ఈ సంస్థ రు 1.62 కోట్లు చెల్లించింది. అయినప్పటికీ, బుణాల మీద, పెట్టుబడిమీద 5.2 శాతం ప్రతిఫలం లభించింది. ఇది ప్రశంసనీయమైన విషయం" అని శ్రీ గురుమూర్తి చెప్పారు.

పాత బస్సుల స్థానే కొత్త వాటిని తెప్పించేందుకు రవాణా సంస్థ చర్యలు తీసుకుంటోందని చెబుతూ, ఈ ఏడు 200 కొత్త బస్సులను ప్రవేశపెట్టటం జరిగిందని మంత్రి చెల్లడించారు. రానున్న రెండు మూడేళ్లలో ఖర్చుపడున్న 475 పాత బస్సుల స్థానే కొత్త రాగలవని, రవాణా సంస్థ విస్తరణ పనికొరకు నిధులు వాహనాలను, విడిభాగాలను వేంచేసే రు 13 లక్షలు సంపాదించిందనీ వివరించారు.

సిబ్బంది, మార్గాలు, ఆదాయంవగైరా విషయాలకు సంబంధించి రవాణా సంస్థ సాధించిన ప్రగతిని మంత్రి సమీక్షించారు. రవాణా సంస్థ సాధించదగు అభివృద్ధి ఇంకా ఎంతో ఉన్నదని ప్రభుత్వం భావిస్తున్నదనీ, సంస్థ నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించ జేసేందుకు శాయశక్తులా కృషి జరుగుతున్నదనీ ప్రకటించారు.

కర్నూలు జిల్లాలో రోడ్డురవాణా జాతీయీకరణ పథకాన్ని ప్రస్తావించి, మద్రాసుకోర్టు తీర్పు మూలంగా దానిని ఉపసంహరించవలసి వచ్చిందని శ్రీ గురుమూర్తి చెప్పారు. ఈ కారణంగా రవాణా సంస్థకు రు 15 లక్షలు నష్టం కలిగిందనీ, దీనికి తోడు బస్సు యజమానులకు రోజుకు రు 125 చొప్పున నష్టపరిహారం చెల్లించవలసిందిగా అది ఆదేశించబడిందనీ తెల్పారు. "కర్నూలుజిల్లాలో రవాణా జాతీయీకరణకు, సవరించబడిన ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం గతనెలలో గెజెట్‌లో ప్రకటించింది. బస్సు యజమానులుగానీ, తదితరులుగానీ ఏవైనా అధిక్షేపణలు ఉంటే తెలియజేసుకునేందుకు ఒక నెలరోజులు గడువు ఇవ్వబడింది. ఈ గడువు అనంతరం అధికారులు ఆ అధిక్షేపణలను విచారిస్తారు. ఆ మీదట కర్నూలు జిల్లాలో ఈ పథకం అమలులోకి వస్తుంది" అని ఆయన వివరించారు.

రవాణా పర్మిట్లకు సంబంధించిన నిబంధనలు, పద్దులులను సూక్ష్మీకరించినందువల్ల మాతదితర చర్యలు తీసుకున్నందు వల్లనూ ఖర్చుపడుతూ రాష్ట్రంలో వర్తకవాణిజ్యం స్వేచ్ఛగా కొనసాగుతున్నాయనీ, లారీ యజమానులనుంచి ప్రస్తుతం ఎలాంటి ఫిర్యాదులు రావటం లేదని మంత్రి తెలియజేశారు.

కార్మికుల కొరకులకు సంబంధించినంత వరకూ, కరువుభత్యాన్ని జీవన వ్యయ సూచితో జతపరచాన్న మాదిరిగా అయిదు ఆమోదించడానికి, ఆ సూచనను ఆమోదించినట్లయితే ప్రభుత్వానికి ఖర్చు చాలా ఎక్కువ అవుతుందనీ ఆయన తెల్పారు.

వివాదాలను లాలీద్వారా పరిష్కరించాలన్నదే ప్రభుత్వ విధానమని చెబుతూ "కొన్ని సందర్భాలలో నేను పైకం రాజీ కుదిర్చే అధికారిగా వ్యవహరించి, స్నేహపూర్వకమైన పరిష్కారాలను సాధించాను" అని శ్రీ గురుమూర్తి వెల్లడించారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం, హెచ్. ఎం. టి. తదితర అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అయినమీదట రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు పెరుగుతాయని మంత్రి చెప్పారు.

కార్మికులకు వ్యాయం సమకూర్చేందుకు ప్రభుత్వం కృషిచేయగలదంటూ తాము లోగడ ఇచ్చిన హామీని పునరుద్ఘాటిస్తూ, శ్రీ గురుమూర్తి తమ ప్రసంగాన్ని ముగించారు.

ఈ నెల 9—న మద్రాసు వచ్చిన అమెరికా పెట్టుబడి, పారిశ్రామికాభివృద్ధి బృందం - విమానాశ్రయంలో తీసిన ఈ చిత్రంలో (ఎడమనుంచి కుడికి) శ్రీమతి జెన్నె బి. పెయిన్, డా. హావర్డ్ జె. ఫిలిప్, శ్రీ లీకాబెన్స్, శ్రీ స్టర్మాన్, శ్రీ జార్జి బెక్ (డిక్సిలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగి), శ్రీ హ్యారీ హాచ్. విట్టింగ్‌హ్యామ్, శ్రీ హ్యారీ హాచ్ స్టోన్, కుమారి పెటియా వి. హార్మాన్‌గార్లు ఉన్నారు.

సరిహద్దుఒప్పందానికిపాక్ చైనాల ప్రయత్నం అక్రమం

భారతప్రభుత్వ తీవ్ర ఆక్షేపణ

"కాశ్మీర్‌పై పెకింగ్ ధోరణికి లక్ష్యం భారత పాక్ సంబంధాలు చెడగొట్టాలనే"

"లోగడ చేసిన వాగ్దానాలకు భిన్నంగా" భారత, పాకిస్తాన్ దేశాల మధ్య వైషమ్యాలు కల్పించడానికి, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను కల్పించడానికి కాశ్మీర్ సమస్యను చైనా ఉపయోగించుకోవడాన్ని భారత ప్రభుత్వం నిశితంగా విమర్శించింది.

న్యూఢిల్లీ, మార్చి 12:

చైనా విషయంలో చైనా వైఖరిపట్ల ఆక్షేపణ తెలుపుతూ ఢిల్లీలోని చైనీస్ రాయబార కార్యాలయానికి భారత ప్రభుత్వమొక లేఖ నందజేసింది. ఆ లేఖలో ఇంకాయిలా ఉన్నది. :—"వారి విషయం తమ వైఖరిని పూర్తిగా మార్చుకోవడంలో గల ఉద్దేశం నున్నట్టుంది. ఇరుగు పొరుగు దేశాల మధ్య సత్సంబంధాలకు, ఆసియా ఆఫ్రికా సమైక్యతకు దోహదం చేయడానికి మారుగా, చైనా ప్రభుత్వం చర్యలు ఆసియా, ఆఫ్రికా దేశాల మధ్య చీలికను కల్పించడానికి ఉద్దేశించినవి.

చైనా పాకిస్తాన్ సరిహద్దు నిర్ణాయక ఒప్పందం (ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దుపై) త్వరలో ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు సంతకాలు చేయనున్నట్లుగా పేర్కొంటూ, ఇటీవల పెకింగ్‌లో వెలువడిన చైనా పాక్ సంయుక్త ప్రకటనపట్ల భారత ప్రభుత్వ లేఖ తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

"పాకిస్తాన్ చైనా దేశాలకు ఉమ్మడి సరిహద్దు లేదనీ ఆ రెంటికీ నడుమ భారత రాష్ట్రమైన జమ్మూ—కాశ్మీర్ ఉన్నదనీ లోక విదితం. దురాక్రమణ ద్వారా పాకిస్తాన్ చేజిక్కించుకొన్న ప్రాంతంలో వాటా పొందటం భారత, పాకిస్తాన్ విభేదాలను భారత దేశంపై దురాక్రమణ జరపాలన్న తమ ఎత్తుగడలకు ఉపయోగించుకోవడం చైనా ఈ సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి కారణమని స్పష్టపడుతుంది.

ఈ లేఖను, 1964 జనవరి అనంతర పెకింగ్, ఢిల్లీ ఉత్తర ప్రత్యుత్తరాలలో కూడుకొన్న శ్వేత పత్రాన్ని లోక్ సభలో ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టింది. మిగిలిన లేఖలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పత్రికలకు జారీ చేస్తూనే వచ్చింది.

గత బుధవారంనాటి లేఖలో ఈలా ఉన్నది

చైనా పాకిస్తాన్ సరిహద్దు నిర్ణాయక సంఘం, ఉభయ దేశాల మధ్యగల సరిహద్దునను నిర్ణయించినదనీ, తదనుగుణంగా ఒప్పందం పై త్వరలో రెండు దేశాల విదేశాంగ మంత్రులు సంతకాలు చేయనున్నారనీ, ఈ నెల 7 వ తేదీన పెకింగ్‌లో వెలువడిన సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది. పాకిస్తాన్ అధ్యక్షుని గౌరవార్థం ఈ నెల 2 వ తేదీనాడు జరిగిన విందులో చైనా అధ్యక్షుడు చేసిన ప్రసంగల వార్తలను కూడా భారత ప్రభుత్వం చూసింది. చైనా, పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడమే కాక, ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమైక్యతకు దోహదకారిగా చైనా అధ్యక్షుడు ఆ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా, పాకిస్తాన్‌ల కు ఉమ్మడి సరిహద్దు లేదని, ఆ రెండింటికీ నడుమ భారత రాష్ట్రమైన జమ్మూ, కాశ్మీర్ ఉన్నదనే విషయంలోకివిదితం. కాశ్మీర్ ఉత్తర ప్రాంతం దురాక్రమణ వ్యాపారిరుద్ధమైన క్రమద్వారా మాత్రమే పాకిస్తాన్ ఆధీనంలో ఉండడం సంభవించింది. ఆ ప్రాంతం విషయంలో సరిహద్దులను గురించి ఇతరులతో చర్చించేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పాకిస్తాన్‌కు ఎట్టి హక్కులేదు. అందువేత ఆ ప్రాంతం సరిహద్దు విషయమై చైనా, పాకిస్తాన్‌లు 1963 మార్చిలో కుదుర్చుకున్న ఒప్పందం పూర్తిగా న్యాయ విరుద్ధం. అది చెల్లనేరదు.

ఫ్రెంచి యువతి భూగర్భ నివాసం

సైగన్, మార్చి 12: భూగర్భంలో నూరు మీటర్ల లోతు 88 రోజులుగా ఏకాంతంగా ఉంటున్న బూసీ లారెస్ అనే 26 సంవత్సరాల ఫ్రెంచి అమ్మాయిని రేపు బయటికి తీసుకువస్తున్నారు.

ఆమె డిసెంబరు 14 నుంచి అక్కడ ఉంటున్నది. మొత్తం 90 రోజులు ఆమె అట్లా ఉండవలసివస్తుటికీ, ఆమె శరీరపరిస్థితి నీరసపడి పోతున్నందున ముందుగానే వెలుపలికి తీసుకువస్తున్నారు.

ఆంటోయిన్ సెస్సి అనే మరొక 35 సంవత్సరాల వ్యక్తి గత నవంబర్ 18 నుంచీ జోడీ 500 మీటర్ల దూరంలో వున్న ఒక గుహలో ఉంటున్నాడు. ఏప్రిలు 5 వ అతను బయటికి వస్తాడు.

భూగర్భనివాసంలో రికార్డు సృష్టించిన (62 రోజులు) మైకేల్ సిఫ్రే ఈ ప్రయోగాలు నిర్వహిస్తున్నారు.

ఎరువుల పంపిణీ పద్ధతిలో మార్పులు

ప్రవీణుల సంఘానికి విజయవాడలో వివరణ

విజయవాడ, మార్చి 13—"మార్కెటింగు సొసైటీనుండి సరసరిని ప్రాథమిక సహకార సంఘానికి ఎరువులను పంపిణీ చేయటానికి సొసైటీకి అభ్యంతరం ఏమీలేదు" అని ఈ ఉదయం కృష్ణా జిల్లా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు హాలులో కేంద్ర ఎరువుల ప్రవీణ సంఘ సభ్యులకు జిల్లా సహకార మార్కెటింగు సంఘం డైరెక్టరు శ్రీ నారాయణరావు స్పష్టం చేశారు. ప్రస్తుతం కలెక్టరు ఫలానా ఫలానా బ్లాకులకు యివ్వాలని నిర్ణయించటం, బ్లాకులవారు ప్రాథమిక సహకార సంఘాలకు పంపిణీపెట్టటం జరుగుచున్నదని దీనివల్ల చాలా జాప్యం జరుగుచున్నదని వివరించారు.

జిల్లా సెంట్రల్ కో ఆపరేటివ్ అధ్యక్షులు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్య కూడ ప్రాథమిక సొసైటీకి యివ్వటానికి ఎట్టి యిబ్బందిలేదని చాలినంతగా ఎరువులు లేకపోవటంవల్ల రైతుల ఆందోళన ఎక్కువగా ఉందని, ప్రయోజనం ఉంటుందని గ్రహించిన ప్రతిరైతు ఏదో విధంగా పకాలంలో ఎరువు ఉపయోగించుకుందామనే ఆదురూపడుతుంటాడని చెప్పారు. ఇచ్చే పరపతి సౌకర్యం ఎరువు మూలంగానే యిస్తే, రైతుకు యిబ్బంది కలుగుతుందని ఒక ప్రవీణుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ బాలవీరరాఘవయ్య రైతు ముందు వ్యవహారం చేసుకోటానికి తరువాత ఎరువులు వాడుకోటానికి పరపతి సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారన్నారు.

ఉన్న పరపతి పరిమితులను, ఎరువుల ఉత్పత్తి పరిమితిలో అత్యధిక ప్రయోజనం సాధించటం ఎట్లా అనేది సమస్య అని ప్రవీణుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

———:o:———

మద్రాసు, మార్చి 12: కొందరుస్కూలు విద్యార్థులు ఈ ఉదయం మాంబలంలో ఒక బస్సుపై రాళ్ళు రువ్వినందువల్ల, ముగ్గురు ప్రయాణీకులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

న్యూజిలాండ్ జట్టుకు 5 వికెట్లకు 227 పరుగులు

బొంబాయి, మార్చి 12: మూడో క్రికెట్ టెస్టు పోటీలో నేడు ఆట పూర్తయ్యేసరికి న్యూజిలాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 227 పరుగులు తీశారు. దేశీయుడు 37 పరుగులకు మూడు వికెట్లు వచ్చాయి. లింగ్ 109 పరుగులతో ఇంకా ఆడుతున్నాడు.

నీగ్రోల పౌరహక్కుల ఉద్యమం

సెల్మాలోదౌర్జన్యాలకు మతాచార్యుని బలి

సెల్మా (అలబామా), మార్చి 12:

నీగ్రో హక్కుల ఉద్యమ ప్రదర్శనలలో పాల్గొనే నిమిత్తం డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇక్కడికి వచ్చి గత మంగళవారంనాటి రాత్రి కిల్లోలలలో గాయపడిన శ్వేతజాతీయుడైన క్రైస్తవమత బోధకుడు రెవరెండ్ జేమ్స్ రీబ్ నిన్న రాత్రి ఆసుపత్రిలో మరణించారు.

సెల్మాపట్టణ పోలీసుశాఖ ప్రధానాధికారి ఈ విషయం ప్రకటించారు.

వైట్ హౌస్‌వద్ద ప్రదర్శనలు

నీగ్రో హక్కుల ఉద్యమానికి సంబంధించిన శ్వేతజాతీయులు, నీగ్రోలు కలసి మమూరు 12 మంది నిన్నటి రోజున అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అధికార నివాసమైన వైట్‌హౌస్‌లోనే బైఠాయింపు ప్రదర్శనలు జరిపారు.

వరిగా అడేసమయంలో, పౌరహక్కులు చట్టాన్ని పార మెంటుచేత ఆమోదించేయడంలో వారవ మూసీనందుకై అధ్యక్షుడు జాన్సన్‌కు నీగ్రో ప్రచురణకర్తలు అవార్డు సమర్పించడం జరిగింది.

వెలుపల బైఠాయింపు ప్రదర్శనలు జరిపినవారిలో కొందరు నిరాహారదీక్ష ప్రారంభించినట్లు తెలియవచ్చింది.

తమను పన్నాలించడానికి వచ్చిన నీగ్రో ప్రచురణకర్తలతో మాటాడుతూ, నీగ్రో ప్రదర్శకులు తమ నినాదాలు ప్రాంగణంలోనే బైఠాయింపుకు పూనుకొన్నట్లు జాన్సన్ తెలిపారు. దీనివల్ల నిన్నటి కలిగినట్లు కూడా జాన్సన్ వారితో అన్నారు.

గురునాథరెడ్డి ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 12: ఆంధ్ర శాసన సభలో కమ్యూనిస్టుపక్షపు శ్రీ గురునాథరెడ్డి ఎన్నికెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును నేడు హైకోర్టు డివిజన్ బెంచు రద్దు పరచింది. ఈ డివిజన్ బెంచిలో న్యాయమూర్తులు శ్రీ పి.రెడ్డి, శ్రీగోపాల పుచ్చయ్యలు ఉన్నారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండా లక్ష్మణ్ ఎన్నికలో జరిపిన పిర్యాదు ఆధారంగా ఎన్నికల ట్రిబ్యునల్ నిరాధారమని కూడా ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది.

గత సాధారణ ఎన్నికలలో చిన్న కొండూరు నియోజకవర్గంనుండి శ్రీ కొండా లక్ష్మణ్‌ను ఓడించి శ్రీ గురునాథరెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది.

శ్రీ రెడ్డి ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ ముందు సవాలు చేయగా, ఇంతకాలం వివారణజరిపి ఈ తీర్పు ఇచ్చారు.

ఈ తీర్పును సవాలుచేస్తూ శ్రీ రెడ్డి హైకోర్టులో అప్పీలు చేశారు.

ఈ కేసును కొట్టివేస్తూ శ్రీ రెడ్డి నష్ట పరిహారంగా 500 రూపాయలు చెల్లించాలని కూడ తీర్పు చెప్పారు.

చైనాతో రాజీకి రష్యా చర్యలు

మాస్కో, మార్చి 12—చైనా—సోవియట్ సంబంధాలమెరుగుదలకు కొత్తగా కొన్ని చర్యలు గైకొనడం జరిగినట్లు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ పత్రిక నేడు ప్రకటించింది.

గత వారం మాస్కోలో జరిగిన 19 దేశాల కమ్యూనిస్టు పార్టీల సమావేశం "ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సమైక్యతా సాధనలో ప్రధాన ఘట్టమని," ప్రావ్దా సంపాదకీయంలో పేర్కొన్నది.

ఆ సమావేశ నిర్ణయాలను పేర్కొంటూ, "ప్రస్తుత విభేదాలను తొలగించడానికి" దృఢ సంకల్పం వ్యక్తమైనదని ప్రావ్దా వివరించింది.

(3 వ కాలం తరువాయి)

మార్గానికి మారుతారేమో."

ఈ అభిమాదుల కార్యకలాపాలు అంతకు పూర్వం జరిగాయి. తెనాలి సమావేశానికి ముందు వారు చైనాతో సంబంధాలు ఏర్పర్చుకున్నారు. తెనాలిలో మావో లోమ్మలు ప్రదర్శించారు. వారి ఉద్దేశాలు అక్కడికే ఓ రూపానికి వచ్చాయి. తరువాత కలకత్తా సమావేశం వేళకి సన్నాహాలు దశకి, ఈ సన్నాహాలు వచ్చాయి. ఆవసరమైన దంతా పూర్తి అయి, దేశద్రోహశక్తులకు వ్యతిరేకంగా విద్రోహకాండకు అవసరమైన రంగం సిద్ధమైంది.

శ్రీ నంద: దేశంలో—విద్రోహక చర్యల రూపేణా, వారు పంతెనలు కూలద్రోశారా? ఇతర జాతీయ పరికరాలు కూలద్రోశారా? అని అడిగితే నేను చెప్పే సమాధానం ఒక్కటే, అంతదాకా వారిని మేం రానివ్వలేదు. ఇదివే వాటిని అపకపోతే, ఆ తర్వాత వారి చర్యలను తొక్కిపెట్టడం చాలా కష్టమయ్యేది. ఒక్క రోజుకూడా జాప్యం చేయకుండా వారిని అణచివేయడం మా బాధ్యత. ఇక ఇది రాజ్యాంగ విరుద్ధంకాదనీ, అత్యావసర పరిస్థితుల దృష్ట్యా ఇందుకు రాజ్యాంగబద్ధమైన అవకాశం కలిగిందనీ, దేశరక్షణ చట్టం, రాజ్యాంగయుక్తమైనదనీ, శ్రీ నంద వివరించారు.

ప్రతిపక్ష సభ్యులకేకల మధ్య దేశాయాంగమంత్రి తాము తీసుకున్న చర్యలను రాజ్యాంగబద్ధమైనవన్నారు.

అటుతర్వాత శ్రీ నంద, ఫిబ్రవరి 18 నాడు లిపించిన, అసాధారణ కమ్యూనిస్టు విద్రోహ చర్యల ప్రకటన పత్రాన్ని" లోక్‌సభ గుర్తించినట్లు ప్రకటించారు.

నందా ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

ధాలను సేకరించాలనుకున్నారు".

ఇటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించటం ఎలా సాధ్యమవుతుందని దేశాయాంగ మంత్రి అన్నారు.

శ్రీ నంద తమ ఉపన్యాసం ప్రారంభిస్తూ ఇలా అన్నారు :

"నేను ఇతరుల స్వేచ్ఛను ప్రతిబంధకం కల్పించిగాని లేదా ఇతరులను ఇక్కట్లపాలు చేసిగాని ఆనందించే వ్యక్తినిగాను. అటువంటిదైనా జరిగితే గురుతరమైన బాధ్యతతో, బాధాకరమే అయినా, దేశభద్రతలను కాపాడవలసినవే యిలా చేశాను."

అతివాదులకు మితవాదులకు మధ్యగల వ్యత్యాసాలను "పేర్కొంటూ రాజకీయ భిన్నధ్రువాలు రాజకీయ సంబంధాలు ఎప్పుడూ, స్థిరంగా ఉండక మారుతూ ఉంటాయి అని నేను నమ్ముతున్నాను. ఇటీవల రష్యాలో జరిగిన ప్రధానమైన మార్పులు వచ్చాయి. అలాగే చైనాపాకిస్తాన్‌తోకూడా పరిస్థితి మారుతూ వస్తున్నాయి." అన్నారు.

"నా అనుభవంలోనూ నేను చెప్పగలిగేది ఏమి అంటే, కుటుంబాలలో నిగ్గాగా అల్లిన బంధాలన్నీ కొన్ని సమస్యల మీదనే నేను మాట్లాడేశాను."

రాజ్యాంగబద్ధంగా తెలియజేసిన పిర్యాదులు పిన లను, రాజ్యాంగ విధానాలను, ప్రజాస్వామ్యాలను పాటించే భారత కమ్యూనిస్టు పార్టీ లాంటి ఆశిస్తున్నారు అని శ్రీ నంద అన్నారు.

కేరళ అతివాదుల నాయకుడు శ్రీ నంబూద్రిపాడ్ వాదనలు ప్రస్తావించి, తీరుతో అతి, మిత రెండూ కలిసిపోయాయని చెప్పుంటి. తాను స్వయంగా చైనా 'దురాక్రమణదారు' అని ప్రకటించారు. మళ్లీ ఈ చెప్పమంటే బాబు ఆంధ్రోపకరమైన పైళ్ళలని ఇటీవల అవలంబిస్తూ వచ్చాడు" అన్నారు.

కేరళలో జరిగిన పార్టీ సమావేశం, ప్రభుత్వం ఏర్పాటుచేయడం, ఓటమిపాలే, పెద్ద పెట్టున తాము ఆందోళన చేస్తామనీ, బ్రిటిష్ వారుల నగుల గొట్టుతామనీ, శ్రీ నంబూద్రిపాడ్ అన్నట్లు పేర్కొని దేశీయాంగమంత్రి ఈ దేశం అట, ఇంత తక్కువ ఓట్లు మాత్రమే పొందారు. అంటే ప్రజల మొగ్గు ఎలా ఉందో చెప్పనక్కర్లేదు. పోతే పేదవారమనే ఈ కమ్యూనిస్టులు భారీఎత్తున విధులను ఎన్నికలకు వాడారు. అది ఎక్కడనుంచి వచ్చింది.

భారతదేశంలో పరిస్థితులు మారినవనీ, "పాయుధ విప్లవానికి, సమయం వచ్చిందనీ" చైనావారుంచి అతివాద కమ్యూనిస్టు పార్టీ ఆదేశాలు వచ్చినవని శ్రీ నందా పేర్కొన్నారు.

సాయుధ తిరుగుబాటు యత్నాలు

శ్రీ నంద ఇంకా ఈ వివరాలు తెలిపారు: గత ఏప్రిలులో పార్టీ కేంద్ర కంట్రోలు సంఘం వెలువర్చిన నివేదికలో అతివాదులను "పెకింగ్ అనుయాయులను విదేశ అంతరంగిక బాహ్య భద్రతకు రెండింటికీ ఉపద్రవం అని పేర్కొన్నారు"..

అనంతరం పార్టీలో రాజకీయప్రాతిపదికను చైనాయే చేసింది. మితవాదులుసంచికూడా రహస్యంగా చైనా పరమైన చర్యలను ఉంచవలసిన అవసరంకూడా అతివాదులకు కలిగింది. భూగర్భ పరికరాలు ఎంతో రహస్యంగా కుదుర్చుకోవాలని ఆదేశాలందాయి. ముఖ్యంగా పార్టీ పథకాన్ని మితవాదులకు అసలు తెలియనివ్వకూడదు, ఎందుకంటే రహస్యమైన పాయుధ తిరుగుబాటు సన్నాహాలు చేయాలి.

ఇవన్నీ అలవాటుచేసి, కోర్టు ఎదిపెట్టకపోవటానికి కారణాలు విషయం గ్రహిస్తూ వచ్చి, మితవాదులు ఈ విషయమైన పరిత్యక్తికంటైన సమాధానం ఇవ్వగలదేమో అన్నారు శ్రీ నంద.

మితవాదులు : మేము వారిని అరెస్టు చెయ్యలేదు.

శ్రీ నందా : మితవాదులకు అతివాదుల గురించిబాగా తెలుసును. ఎందుకంటే అతివాదులు చాలా రహస్యముగా ఎవరికీ తెలియకుండా తమ విధ్వంసకాండలు సాగించాలనుకున్నారు. అవలు దృఢపరిచారంగాక ఇటువంటి బలవత్తరమైన కారణంగానే పిలిక ఏర్పడింది. చైనా దురాక్రమణ సమయంతోకూడా అతివాదులు ప్రజలను తిరుగుబాటుకు ప్రోత్సహించజూచారు.

నిషేధం విషయం

పార్టీని మొత్తముగా నిషేధించాలనే ప్రతిపాదనను ప్రస్తావించి పార్టీ పక్షం తమ కోరగ్గ తీర్మానానికు నభ తమ అభిప్రాయాలను తెలిపారని, అంతే తాను ఇంకా వేచి చూడాలనే అనుకుంటున్నానని శ్రీ నందా అన్నారు : "ఎందుకంటే పరిస్థితులుబాగుపడినవారే మంచి

(మిగిలా 8 వ కాలంలో)

పాకు తీసికొను సందర్భములో త్వరగా మా వస్త్రములు విక్రయించుటకు -

తేది 27 మార్చి 1965 వరకు 5% తగింపు రేటు,

కంట్రోల్ లేని వస్త్రములన్నింటిమీద ఇస్తున్నాము.



అసమాన నాణ్యతేగాక ఖర్చుకూడా తక్కువే

ఓరియంట్ ఆల్ పర్పస్ పంకా

తేలిగ్గా, దృఢంగా వుంటుంది ధర తక్కువ ఓరియంట్ ఆల్ పర్పస్ పంకా. దాని కయ్యే ఖర్చుకూడా చాలా తక్కువే. దీన్ని టేబిల్ లేక సీలింగ్ పంకాగానూ, గోడకు బ్రాకెట్ పంకావలెనూ, లేక ఏర్ సర్క్యులేటరుగా కూడా వాడుకోవచ్చును. ఈ క్రొత్త ఆకర్షణలతో మీకు యిప్పుడు లభిస్తోంది.

* క్రొత్తరకం థ్రాపెల్లర్ టైపు బ్లేడ్లు
* క్రొత్తరకం సెంటర్ రింగు
* క్రొత్తరకం క్రోమియం ప్లేటుస్టీల్ బ్లేడు బాస

వేగం హెచ్చుతగ్గు చేసుకోడానికి రెగ్యులెటరుకూడా లభిస్తోంది.

గ్యారంటీ 2 ఏండ్లు



సీలింగ్



అంబాసడర్ ఆసిలేటింగ్



డీలక్స్ ఆసిలేటింగ్



ఆల్—పర్పస్

ఓరియంట్ పంకా

అందమైన డిజైను

సాటిలేని ఇంజనీరింగ్ నైపుణ్యం

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి.

కలకత్తా-54

డిస్ట్రిబ్యూటర్లు : మైసూరుకు : హిందుస్థాన్ డీలర్స్ లిమిటెడ్, కెంగేరి రోడ్, బెంగుళూరు, ఫోన్ : 70272: ఆంధ్రప్రదేశ్ లో బ్రాంచీలు : 4-3-339, సుల్తాన్ బజార్, హైదరాబాదు-1. ఫోన్ : 43458 మరియు రామగోపాల్ పేటి, విజయవాడ 1, ఫోన్ : 291

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి 1965 సంవత్సరం మార్చి 13 శనివారం
తిథి పంచమి : రా. 12-47 వరకు ; నక్షత్రం : మ. 10-53 వరకు ; యోగం : రా. 6 16 మొదలు 7-45 వరకు.

1965 సం॥ మార్చి 14 ఆదివారం ఆదివారం ద్వాదశి : రా. 10 19 వరకు ; నక్షత్రం : ఉ 9-5 ; వర్జ్యం : రా. 8 58 మొదలు 10-27 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మునుపెంచిన
పత్రికల యాస్థితియు తన మనంబువెకిగు దా
కొనులకు నవి పేరుకునికి
వేరయునాము పరమ ధర్మపథములెల్ల.
(సుపాళాగమము)

శ్రీ క్రోధి సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి శనివారం

కేరళ స్థితి

—:o:—

కేరళలో ఏమి చేయాలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆలోచిందబోతూ వుండగానే కేంద్ర మంత్రి శ్రీ సంజీవ రెడ్డి హైదరాబాదులో విలేఖరులతో ముచ్చటిస్తూ కాంగ్రెస్ మిశ్రమ మంత్రి వర్గాలను ఏర్పాటు చేయడం మంచిదనే ఒక అభిప్రాయం వ్యక్తపరచారు. కేవలం కేరళ కోసమని వారు ఆ అభిప్రాయం ప్రకటించకపోయినా, సందర్భాన్నిబట్టి అది కేరళకు వర్తిస్తుందేమో అనిపిస్తుంది.

అయితే కాంగ్రెసు అధిష్ఠాన వర్గం వేరే విధంగా నిర్ణయించింది. కాంగ్రెసుపార్టీ కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదని, ప్రతిపక్షంగా మాత్రమే వుంటుందని తీర్మానించింది. అల్ప సంఖ్యాక వర్గంతో ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు పార్టీ తోడ్పడే అవకాశం వున్నదా అంటే, బోర్డు సమావేశానంతరం అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చేసిన ప్రకటనను బట్టి ఆ అవకాశం లేనట్లే స్పష్టపడింది. దీని వల్ల ఈ పార్టీ కాంగ్రెసు సంపూర్ణ ప్రతిపక్షంగా మాత్రమే పనిచేయడానికి నిశ్చయించుకొన్నది. కాంగ్రెసుకు అక్కడి ఇంతకంటే గత్యంతరం లేదనే చెప్పాలి.

కాంగ్రెసుకు కేరళలో స్వయంగా ప్రభుత్వాన్ని స్థాపించగల సంఖ్యాబలం మున్నటి ఎన్నికలలో రాలేదు. ఇందుకు తగు పాటు కాంగ్రెసు వాదులను నిందించి లాభం లేదు. కాంగ్రెసులో వీలికిలు, ముఠాలు లేని స్థితి ఏ రాష్ట్రంలో వున్నది గనుక? కాంగ్రెసులో కూడ ఈ ముఠా తత్వం లేకపోలేదు. కొన్ని సందర్భాలలో ఈ వీలికిల ధోరణులు ఏదో కారణం చేత ప్రముఖ నాయకులే ప్రోత్సహించడం జరుగుతున్నది.

కాంగ్రెసు నాయకులలో వర్గ ప్రబోధాలు అధికమై అదుపులో అవి లోపించి పోతున్నవనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. ఏ ప్రధాన విషయం వచ్చినా వారు ఏకీభావంతో మాట్లాడడమే అరుదు. మధ్య మధ్య మహాత్మా గాంధీ, వారి సిద్ధాంతాలను కూడా తేవడం కిష్టదాయకమైన రాజకీయాలకు నువ్వు పెద్ద ప్రమాదం కలిగించి కారణంగా పేద ప్రజల [illegible] ఎన్నికలు [illegible] లక్ష్యసిద్ధి లోపిస్తుంది. [illegible] ఎలా [illegible] స్థితి సంప్రాప్తించింది వివరాలు [illegible] విషయంలో కూడా కాంగ్రెసు వారిలో ఒక ఏకీభావం వ్యక్తంగాదు.

ఈ స్థితిలో కాంగ్రెసు కేరళలో గడ్డుస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందనడంలో ఆశ్చర్యం ఏమీ వుంటుంది? పైగా ఇదివారికి అక్కడికక్కడ కూడా కాదు. అక్కడి కాంగ్రెసు ఒక పార్టీ చిల్ల సంఖ్యాకి ప్రభుత్వాన్ని బలపరచింది. మరొక పార్టీ మిశ్రమ ప్రభుత్వానికి ఒడబడింది. ఆ రెండు పద్ధతులు కూడా సరిగా పనిచేయలేదు. క్రితంసారి స్వల్ప సంఖ్యాకులను సంపాదించి ప్రభుత్వం ఏర్పరిచింది అదీ సవ్యంగా పనిచేసిందని చెప్పలేము. మధ్యలోనే పార్టీలో తిరుగుబాటు ఎదురై ప్రభుత్వం పడిపోయింది. ఇప్పుడు ప్రత్యక్షంగా మాత్రమే పనిచేయడానికి నిశ్చయించింది. ఇందులో కొంత ఔచిత్యం లేకపోలేదు.

కేరళ శాసన సభకు ఎన్నికైన 133 మందిలోను, 29 మంది అలవాడి కమ్యూనిస్టు సభ్యులు నిర్బంధంలో వున్నారు వారి విడుదల జరిగే వరకైనా ఆగి తేలే పోయింది. పోతే మిగిలిన వారు 104 మంది వీరిలో కాంగ్రెసు వారి సంఖ్య 36 మాత్రమే మిగిలిన 68 మంది ఇతర పార్టీలకు చెందినవారు మార్చి 31 తో రాష్ట్రపతి పాలన సమాప్తం కావాలి అంటే ఇతర పార్టీలలో ఏవో కొన్ని కలిపి మంత్రివర్గం ఏర్పాటు చేయించవలసి వుంటుంది. వీరిలో వున్న సిద్ధాంతి తేడాలవల్ల అది ఎంత వరకు సాధ్యమో చెప్పలేము.

కేరళలో ఎందుకు ఈ స్థితి ఏర్పడవలసి వచ్చిందో కాంగ్రెసు వారు, తదితరులు కూడ ఆత్మ పరీక్ష చేసుకోవడం అవసరం. స్వయంకృతాపరాధాలు, నైతిక లోపాలు ఎంత వరకు కారణమో పరిశీలించుకోవాలి.

కేరళ ఎన్నికల పర్యవసానం ఒక కాంగ్రెసుకే గాక పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే అన్ని పక్షాలకు తీవ్ర హెచ్చరిక అనే విషయం మరువకూడదు.

—:o:—

ఆర్. టి. సి. ఆదాయం

ఈ ఫిబ్రవరిలో 98 లక్షలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11 : ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా కార్పొరేషన్ ఆదాయం మున్నెన్నడు లేనంత ఎక్కువ అయింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఈ కార్పొరేషన్ ఆదాయం 98 లక్షలుగా ఉంది. గత సంవత్సరం ఇదే నెలకన్నా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఆదాయం 12 లక్షలు ఎక్కువగా ఉంది.

నెలకు ఒక కోటి రూపాయల ఆదాయాన్ని సాధించాలని ఈ కార్పొరేషన్ తీవ్ర కృషి చేస్తోంది.

ఈ ఫిబ్రవరి నెలలో 28 రోజులే ఉన్నాయి. లేక పోయినట్లయితే ఈ నెల ఆదాయం కోటి రూపాయలు దాటి ఉండేదని అంచనా వేయబడింది.

ఈ గమ్యాన్ని సాధించడంలో బాధ్యులైన కార్పొరేషన్ అధికారులను, సిబ్బందిని శ్రీ పి. వి. రాజు అభినందించారు.

శ్రీ రాజు ఒక వారం రోజుల పాటు ఆంధ్ర, తెలంగాణాలలోని బస్సు డిపోలను సందర్శించడానికి బయలుదేరుతున్నారు.

కార్పొరేషన్ సర్వీసుల గూర్చి ప్రయాణీకుల భావాలు స్వయంగా ఈ పర్యటనలో తెలుసుకోవాలని ఆయన ఆలోచిస్తున్నారు.

సర్వీసుల స్థాయిని పెంచాలని శ్రీ రాజు జనవరిలో చైర్మన్ దశలో ప్రవేశించినప్పటి నుంచి కృషి చేస్తున్నారు.

విజయవాడ, కరీంనగర్, హనుమకొండలలో నవీన ఆరు డిపోలను ఆయన ఈ వరకే నెలకొల్పి ఉన్నారు. అప్పుడు ఆయన [illegible] పరిపాలనా పద్ధతులలో చాలా మార్పులు వచ్చాయి.

రాజమహేంద్రవరం వద్ద

రైలు-రోడ్డు వంతెన

'ఒక పరిశీలకుడు'

"గోదావరి నదిపై రాజమహేంద్రవరం వద్ద రైలు—రోడ్డు వంతెన నిర్మాణం విషయంలో నేను విశేష మర్యాదనేమీ మాట లేదు. నేను ఏది పూనుకొన్నా వివేకమవడ మనేది లేనేలేదు. రైలు— రోడ్డు వంతెన నిర్మాణ పరిశీలనకు వస్తుందనడంలో ఆశ్చర్యం ఏమీవుంది? పైగా ఇదివారికి అక్కడికక్కడ కూడా కాదు. అక్కడి కాంగ్రెసు ఒక పార్టీ చిల్ల సంఖ్యాకి ప్రభుత్వాన్ని బలపరచింది. మరొక పార్టీ మిశ్రమ ప్రభుత్వానికి ఒడబడింది. ఆ రెండు పద్ధతులు కూడా సరిగా పనిచేయలేదు. క్రితంసారి స్వల్ప సంఖ్యాకులను సంపాదించి ప్రభుత్వం ఏర్పరిచింది అదీ సవ్యంగా పనిచేసిందని చెప్పలేము. మధ్యలోనే పార్టీలో తిరుగుబాటు ఎదురై ప్రభుత్వం పడిపోయింది. ఇప్పుడు ప్రత్యక్షంగా మాత్రమే పనిచేయడానికి నిశ్చయించింది. ఇందులో కొంత ఔచిత్యం లేకపోలేదు.

కేరళ శాసన సభకు ఎన్నికైన 133 మందిలోను, 29 మంది అలవాడి కమ్యూనిస్టు సభ్యులు నిర్బంధంలో వున్నారు వారి విడుదల జరిగే వరకైనా ఆగి తేలే పోయింది. పోతే మిగిలిన వారు 104 మంది వీరిలో కాంగ్రెసు వారి సంఖ్య 36 మాత్రమే మిగిలిన 68 మంది ఇతర పార్టీలకు చెందినవారు మార్చి 31 తో రాష్ట్రపతి పాలన సమాప్తం కావాలి అంటే ఇతర పార్టీలలో ఏవో కొన్ని కలిపి మంత్రివర్గం ఏర్పాటు చేయించవలసి వుంటుంది. వీరిలో వున్న సిద్ధాంతి తేడాలవల్ల అది ఎంత వరకు సాధ్యమో చెప్పలేము.

కేరళలో ఎందుకు ఈ స్థితి ఏర్పడవలసి వచ్చిందో కాంగ్రెసు వారు, తదితరులు కూడ ఆత్మ పరీక్ష చేసుకోవడం అవసరం. స్వయంకృతాపరాధాలు, నైతిక లోపాలు ఎంత వరకు కారణమో పరిశీలించుకోవాలి.

కేరళ ఎన్నికల పర్యవసానం ఒక కాంగ్రెసుకే గాక పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే అన్ని పక్షాలకు తీవ్ర హెచ్చరిక అనే విషయం మరువకూడదు.

—:o:—

ఆర్. టి. సి. ఆదాయం

ఈ ఫిబ్రవరిలో 98 లక్షలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11 : ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా కార్పొరేషన్ ఆదాయం మున్నెన్నడు లేనంత ఎక్కువ అయింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఈ కార్పొరేషన్ ఆదాయం 98 లక్షలుగా ఉంది. గత సంవత్సరం ఇదే నెలకన్నా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఆదాయం 12 లక్షలు ఎక్కువగా ఉంది.

నెలకు ఒక కోటి రూపాయల ఆదాయాన్ని సాధించాలని ఈ కార్పొరేషన్ తీవ్ర కృషి చేస్తోంది.

ఈ ఫిబ్రవరి నెలలో 28 రోజులే ఉన్నాయి. లేక పోయినట్లయితే ఈ నెల ఆదాయం కోటి రూపాయలు దాటి ఉండేదని అంచనా వేయబడింది.

ఈ గమ్యాన్ని సాధించడంలో బాధ్యులైన కార్పొరేషన్ అధికారులను, సిబ్బందిని శ్రీ పి. వి. రాజు అభినందించారు.

శ్రీ రాజు ఒక వారం రోజుల పాటు ఆంధ్ర, తెలంగాణాలలోని బస్సు డిపోలను సందర్శించడానికి బయలుదేరుతున్నారు.

కార్పొరేషన్ సర్వీసుల గూర్చి ప్రయాణీకుల భావాలు స్వయంగా ఈ పర్యటనలో తెలుసుకోవాలని ఆయన ఆలోచిస్తున్నారు.

సర్వీసుల స్థాయిని పెంచాలని శ్రీ రాజు జనవరిలో చైర్మన్ దశలో ప్రవేశించినప్పటి నుంచి కృషి చేస్తున్నారు.

విజయవాడ, కరీంనగర్, హనుమకొండలలో నవీన ఆరు డిపోలను ఆయన ఈ వరకే నెలకొల్పి ఉన్నారు. అప్పుడు ఆయన [illegible] పరిపాలనా పద్ధతులలో చాలా మార్పులు వచ్చాయి.

వ్యవసాయ కార్మికుల వేతనాలు నిర్ణయించాలి

శాసన సభలో సభ్యుల సూచన : ఎస్. టి. సి. నిర్వహణపై సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : కార్మిక వర్గంపట్ల కార్మిక మంత్రి న్యాయంగా వర్తించటం లేదనీ అందుకు కనీస వేతనాల చట్టం అమలు జరుపక పోవటమే నిదర్శనమనీ ఖమ్మం జిల్లా కార్మిక రవాణా శాఖ పద్దుపై జరిగిన చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వల్లమల గిరిప్రసాద్ అన్నారు.

చర్చ ప్రారంభంలోనే కోరంలేనందున సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గంటమోగించగా కొందరు సభ్యులు సభలోకి వచ్చారు. తరవాత శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు.

శ్రీ గిరిప్రసాద్ తమ ప్రసంగంలో "వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనాలు నిర్ణయించటం లేదు. కోటి మంది వ్యవసాయ కార్మికులకు 20 మంది జిల్లా ఇన్‌స్పెక్టర్లను నియమిస్తే ఒక్కొక్కరు అయిదేసి లక్షల మంది పాకుల్లను కాపాడగలరా? ప్రస్తుతం అధికారంలో కార్మికులకు వ్యతిరేకమయిన ప్రభుత్వం ఉన్నది. నాలుగైదు సంవత్సరాలకు పూర్వము ఉన్న అధిక ధరలను బట్టి కనీస వేతనాలు నిర్ణయించారు. కార్మికుడు విమర్శించాలంటే 1957లో 125 రూపాయలు ఉండాలని కార్మిక వర్గ నిర్ణయించింది. అందులో మూడవ వంతు కనీస వేతనంగా నిర్ణయించిందంటే కార్మిక వర్గం పట్ల ప్రభుత్వ నైజం బోధపడుతోంది. కనీస వేతనాల నిర్ణయించిన 13 పరిశ్రమల విషయం పునఃపరిశీలించవలసి ఉంది. వెంటనే విచారణ సంఘాలు వేయాలి. వారి సిఫారుసులు వచ్చే లోపుగా తాత్కాలిక సవరింపు ఇవ్వాలి. అమలులో జాప్యం ఉండకూడదు అని, అనగా అలమూరు వంతెన నిర్మాణం ఆలస్యమవుతుంది కాబట్టి ఈ రోడ్డు బ్రిడ్జి అనవసరమని, ఇది ఒక కారణం. మరొకటి మీటింగులే అంధ్ర ప్రభుత్వం తన వంతు వాటాను భరించడానికి చేసిన నిర్ణయాన్ని సభలోనే తేయలేదని.

కేంద్ర ఆర్థిక మంత్రి వెలిబుచ్చిన మొదటి కారణం నిజానికి కేంద్ర రహదారుల శాఖ నుండి రావలసినట్టిది. రహదారుల శాఖ వారు ఈ వంతెన యొక్క ప్రాముఖ్యాన్ని, ఉపయోగాన్ని అలమూరు వంతెన కంటే గోదావరి వంతెనపై 50 మైళ్ల దూరం కలసి వస్తున్న విషయాన్ని గమనించినవారై ఈ వంతెనకు అధ్యంతరం చెప్పలేదు. మరి ఆర్థిక మంత్రి మాత్రమే మనుమతి నూరలేదు.

ఆంధ్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియ జేసి మనూరు 10 వేల అయినది. అప్పటికే రెండర్లు పీలువడం గాని, పీల్చినా అంగీకరించడం గాని జరుగలేదు. అంగీకరిస్తే మాత్రం మించిపోయిన దేమిటి? మళ్లీ పీలువవచ్చు గదా?

గత ఆగస్టులో శ్రీ కృష్ణమాచారిగారు హైదరాబాద్ వచ్చినప్పుడు క్రొత్త ప్రతిపాదన కూడ పెట్టారు. కైలదిళ్ళు—కొత్తగూడెం రైలుదారి నిర్మాణ పద్ధతులో గోదావరి నదిమీదను, వాగార్టువ్ పాగర్ వద్ద కృష్ణమీదనూ రెండు రైలు—రోడ్డు వంతెనలు తయారవుతుని కాబట్టి ఈ గోదావరి రైలు— రోడ్డు వంతెనను అడగకండి, అని. మేమకటికి ఒక ఇళ్లాలు అందిట 'నా తోడికోడలుకు నలుగురు కొడుకులు, నాకేమి లోటు!' కొత్తగూడెం దగ్గర వంతెన కడితే రాజమండ్రి దగ్గర కట్టే పట్టవుతుందా? అలా అయితే కావేరి నది మీద తిరువిరాట్టల్ వద్ద వంతెన కట్టిన తరువాత ప్రక్కనే ఉన్న శ్రీరంగం వద్ద ఇంకా ఇతర చోట్ల 16 వంతెనలు ఎందుకు కట్టారు?

శ్రీ కృష్ణమాచారిగారు గోదావరి నదిమీద రోడ్డు వంతెన నిర్మాణానికి ఎందుకు ఇంత వ్యతిరేకత చూపుతున్నారో అర్థ మవడంలేదు. మనపై వారి కెందు కింత కక్షమీమ?

గత డిసెంబరు నెలలో రామేశ్వరం దీవి ఉప్పెన మూలంగా రైలు తిన్నప్పుడు శ్రీ కృష్ణమాచారిగారు రామేశ్వరం వెళ్ళి తుఫాను వల్ల దెబ్బతిన్న వాళ్ళకు పునరావాసం కల్పించడానికి సేతు సముద్రం ప్రాజెక్టుపని ప్రారంభించారు. తుఫానులో దెబ్బతిన్న వాళ్ళు ముఖ్యంగా జాలర్లు, జాలర్లకు పలు కొనుక్కోవడానికి పడవలు నిర్మించుకోవడానికి సహాయం చేయాలి గాని సేతు సముద్రం ప్రాజెక్టెందుకు? చేపలు పట్టే వాళ్ళ పునరావాసానికి ఒక ప్రాజెక్టు అవసరమైతే రవాణా సమస్య దృష్ట్యా, దేశ రక్షణ దృష్ట్యా ఎంతో ప్రాముఖ్యం గడించుకొన్న గోదావరి వంతెన అవసరం కాదా?

ఈ రైలు— రోడ్డు వంతెన నిర్మాణంలో రక్షణ శాఖకు కల సంబంధం అవసరం కాదనరానిది. పైవాతో మనకున్న యుద్ధ వాతావరణములో, దేశ రక్షణకు ఒక మూల నుండి మరొక మూలకు సేనలను తరలించడంలో ఈ వంతెనకు గల ప్రాముఖ్యాన్ని రక్షణ శాఖవారు గమనించినట్లు కనబడుట లేదు. మనకు ఇష్టపూర్ రైఫిళ్ళు, ఆవడి టాంకులు ఉన్నంత మాత్రాన దేశ రక్షణ సన్నాహాలు పూర్తి అయినట్లు కాదు. సేనలను, సామగ్రిని చేరవేయడానికి హంగైన రహదారులు కూడ ఉండాలి. ఈ సారి పైవారి దండయాత్ర జరిపితే అది మళ్ళీ ఉత్తరాన్నుంచే జరుపుతుందనే నమ్మకం లేదు. సముద్ర మార్గాన్నుంచి కూడా జరిగితే జరగవచ్చు. సిలోనులో పైవారు చేటుకొంటున్నారు. ఇండోనీషియాలో పైవారి వారిని మాట, పైవారు ఇండోనీషియాలకు జపాంతర్గాములు కలవు నౌకా బలం ఉండడం దృష్ట్యా మనకు జలాంతర్గాములు లేవు దృష్ట్యా సముద్రం మీద మనం రాగల ఆపదలన్నిటి నిమ్మరించడానికి వీలులేదు. అట్టి పరిస్థితులలో సుదీర్ఘమైన కోస్తా రక్షణకు ఈ గోదావరి రోడ్డు వంతెన ఎంతగా ఉపకరిస్తుందో రక్షణ శాఖ కూడా గ్రహించాలి. ఇంత ప్రాముఖ్యతను గడించుకొన్న ఈ రైలు రోడ్డు వంతెన నిర్మాణంలో రక్షణ శాఖ తనకు పట్టనట్లుగా ఉండడం చూస్తే ఆశ్చర్యం కలుగుతున్నది.

ఇక ఆంధ్ర ప్రభుత్వ విషయం మొదటోన్ ఆంధ్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి 50 లక్షలు ఇవ్వడానికి అంగీకరించింది. వంతెనకు కావలసిన రెండు కోట్లలోను తన వంతు వాటా ఒక కోటి భరించక తప్పదనుకొన్నప్పుడు, కొంత అయిష్టంగానే అయినా అందుకు ఒప్పుకొన్నది. కాని కేంద్ర ఆర్థిక శాఖ సహకారం లభించక పోవడంతో ఈ విషయంలో వారిని ఒప్పించలేక తానే ఆ రెండు కోట్లు భరించడానికి ఇష్టంలేక ఉరుకొంది; ఇలా ఊరుకొనడానికి కారణం ధవళేశ్వరం వద్ద ఆనకట్ట పునర్నిర్మాణం చేసేటప్పుడు, దానిని బరాజాగా నిర్మిస్తే వంతెన సౌకర్యం ఏర్పడుతుందన్న ఆలోచన అయి ఉంటుంది.

రాజమండ్రివద్ద రోడ్డు వంతెన ధవళేశ్వరం వద్ద బరాజ కంటె ప్రయోజనకరమైనదని ప్రజలు గ్రహించారు. అందుకు వారు ఆందోళన చేస్తున్నారు. ప్రఖ్యాత ఇంజనీరు, కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి అయిన శ్రీ కె. యల్. రావుగారి అభిప్రాయము గూడ ఇందుకు అనుగుణంగా ఉన్నది. ఈ పరిస్థితులలో మళ్ళీ ఆంధ్ర ప్రభుత్వం రోడ్డు వంతెనపైనే మొగ్గి ఉంది. 24—12—64వ తేదీన ఆంధ్రకు చెందిన పార్లమెంటు సభ్యుల బృందం ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గారిని కలుసుకొని వంతెన ఆవశ్యకతను వారికి నచ్చజెప్పారు. ప్రధానమంత్రి ఈ విషయాన్ని సహృదయతతో ఆలోచించి వెంటనే చర్య తీసుకొంటామన్నారు. కాని ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వంలో ఇటువంటి కదలికా గమనించడం లేదు.

ఇక్కడ రాజమండ్రి వద్ద గత ఫిబ్రవరి నెలాఖరుకు 8 స్తంభాలు లేచినవి ఏప్రిలుకల్లా సాగిపోతున్నది. రైలు వంతెనకు మాత్రం కావలసిన డబుల్ గర్డర్లకు అప్పుడే రైల్వేవారు వెండర్లు పిలిచారు. ప్రజల ప్రయోజనాలలో ఆందోళన అధికమవుతున్నది. ఈ పరిస్థితులలో పార్టీ ఆంధ్ర ప్రభుత్వం రోడ్డు వంతెన ప్రతిపాదనకు

చల్లని చల్లనిగాలికొరకు

రాలీఫాన్



SHBI-RFN-80 TEL

ప్రతి రాలీఫాన్‌కు 2 సంవత్సరముల గ్యారంటీ ఇవ్వబడుతుంది. ఎందుచేతనంటే, ఇది కార్యక్షమత దృష్టిలో ఒక అత్యంత విశ్వాసనీయమైన ఫేబుల్ ఫాన్. రాలీఫాన్ అనేక ప్రయోగములు మరియు పరీక్షల ఆధారముగా తయారుచేయబడుతోంది.

పండిత
డి. గోపాలాచార్యులవారి

ఓ జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50 300 Model Letter Writer & Business Correspondence Rs. 2—50 పోస్టేజి అదనం. A. S. MONEY & CO., (A.P). 24, Veerasami Pillai St. Madras-1.

హైదరాబాద్, విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, గుంటూరు వెల్లూరు, మదరాసు, మైసూరు, బెంగుళూరు ప్రజల పేరు పున నమస్కరించి పర్యాటక కార్యక్రమము

మీ జబ్బుల కన్నింటికి కవిరాజ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

హైదరాబాద్ : 10 మార్చి (ఉ. 10 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్. ఫోన్ : 3340.

విజయవాడ : 11 మార్చి (ఉ. 9 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) వెల్‌కంహోటల్, సుమతిబిల్డింగ్స్, గాంధీనగర్. ఫోన్ : 286.

మచిలీపట్నం : 12 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 వరకు) ఇంద్ర భవన్ హోటల్. ఫోన్ : 16.

ఏలూరు : 12 మార్చి (మ. 3 నుండి సా. 6 వరకు) వసంత్ మహల్ లాడ్జి. ఫోన్ : 90—ఎ.

రాజమండ్రి : 13 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) శాంతినివాస్. ఫోన్ : 22—ఎ.

గుంటూరు : 14 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్. ఫోన్ : 181.

నెల్లూరు : 15 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 వరకు) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్ : 100.

మద్రాసు : 15 మార్చి (సా. 4 నుండి 7 వరకు) 16 మార్చి (ఉ. 7 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్. ఫోన్ : 86461.

మైసూరు : 27 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఇంద్రభవన్ హోటల్, ధన్వంతరి రోడ్. ఫోన్ : 590.

బెంగుళూరు : 28 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) 29 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) మద్రాస్ ఉడ్‌లాండ్స్ హోటల్. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్ : 2161.

"క్షణం కూడా ఆలస్యము కాకుండుటకు మీరు విమానంలో ప్రయాణం చేయుదురు. పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్య సలహాలను పొందండి."

* గుండెజబ్బులు * మతిభ్రమ * భగంద * సరముల దుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణాశయవ్యాధులు * అతిమూత్రము * మూలశంఖ విరిక్కములు * శ్వేతకుష్ఠ * నడుమునొప్పులు. యింకా అనేక దీర్ఘమైన, మొండి రోగములకు.

KALPA PHARMACY,
NAVARATNA CHOWK,
JULLUNDUR CITY
(EAST PUNJAB)
Phone: 2401 Gram: 'Kalpaphar

[illegible]

"స్పష్టమైన సమాచారం" అందినట్లు పోలీసుల వెల్లడి

పంజాబులో భారత-పాక్ సరిహద్దు జిలాలకు సాయుధ పోలీసు బృందం పయనం

న్యూఢిల్లీ, మార్చి 12: ఢిల్లీ, పంజాబు ప్రాంతాలలో గత 24 గంటలలోనూ సర్దార్ హైదార్ హత్యా దర్యాప్తుకు సంబంధించి ఢిల్లీ, పంజాబు పోలీసు బృందాలు పరుసగా దాడులు జరిపాయి.

గత కొద్ది రోజులలోనూ ఢిల్లీ, పంజాబులలో ఆరెస్టు చేసిన అయిదుగురు వ్యక్తులను ప్రశ్నించిన తర్వాత పోలీసులు ఈ దాడులు జరిపారు. ఆరెస్టు కాబడిన ఈ అయిదు మందికీ హత్య గురించి "కొంతతెలుసు"నని పోలీసు వర్గాలవారు చెప్పున్నారు.

కొంతమంది ఆచూకీ తీయడంకోసం పంజాబు సాయుధ పోలీసు బృందాలు పంజాబులోని భారత—పాకిస్తాన్ సరిహద్దులలో వున్న రెండు జిల్లాలకు నిన్న రాత్రి బయలుదేరి వెళ్లారు.

"మేము ఒకే ఒక వ్యక్తికోసం గాలిస్తున్నాం. అతనిని గురించి మాకు ఖచ్చితమైన సమాచారం అందింది." అని పోలీసువారు చెప్పున్నారు.

సోమవారం ఉదయం పంజాబు పోలీసులు ఆరెస్టు చేసిన న్యూఢిల్లీలోని టాక్సీ అపరేటర్, చరన్‌జిత్ గర్వాల్ వద్దనుంచి కొన్ని ముఖ్యమైన విషయాలు పోలీసులకు తెలిశాయని దర్యాప్తునకు సంబంధించిన సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

"సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ హత్యకు సంబంధించిన మర్మంలో మేము ఇంతవరకు 40 శాతాన్ని మాత్రమే భేదించ గలిగాము" అని ఉన్నత పోలీసువర్గం ద్వారా పి. టి. ఐ. విలేఖరికి తెలిసింది.

చరన్‌జిత్‌సింగ్ దగ్గరవున్న టూర్టిస్టు కారులలో ఒక దానిని కొంతమంది అద్దెకు తీసుకున్నట్లు అతను పోలీసువారికి తెలియచేసినట్లు తెలుస్తున్నది. అయితే అద్దెకు తీసుకున్నది ఎవర్నైంది అతను చెప్పలేక పోయాడని ఉన్నత పోలీసువర్గాల ద్వారా తెలుస్తోంది.

"చక్కగా వేసుకున్న హత్యా పథకాన్ని నెరవేర్చేందుకు ఉపయోగింపబడ్డాయి" అని చెప్పబడుతున్న రెండు కార్లను దర్యాప్తు బృందం కనుక్కోగలిగింది.

నేటి మధ్యాహ్నానికల్లా మరి కొంత సమాచారం అందవచ్చని ఉన్నత పోలీసువర్గం పి. టి. ఐ. విలేఖరికి తెలియచేసింది.

రాడికిషన్ వెల్లడి

[illegible] జరుగుతున్న [illegible] వెల్లడించారు. ముఖ్యమంత్రి ఇలా వెల్లడించగానే సభ్యులు హర్ష ధ్వానాలు చేశారు.

అంతకుముందు పంజాబు రాష్ట్ర వ్యవహారాలమంత్రి శ్రీ దర్బారాసింగ్ కుట్ర ఫలితంగా ఈ హత్య జరిగిందని అన్నారు. ఢిల్లీ నుండి పాంతకులు రావటం, హత్య జరుగగానే ఢిల్లీకి పారిపోవటం జరిగిందని ఆయన అన్నారు.

ఈ నేర పరిశోధనను అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో ఇద్దరు డి. ఐ. జి అధికారులు 8 మంది జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు ఒక పెద్ద పోలీసు దళం పనిచేస్తున్నదని ఆయన తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో బాలుని దుర్మరణం

40 పూరిళ్లు దగ్ధం : చేగిచెర్లలో దుర్ఘటన

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: అనంతపురంజిల్లా చేగిచెర్ల గ్రామంలో ఈ 9-వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 40 పూరిళ్లు దగ్ధమైపోయాయనీ, ఏడేళ్ల వయస్సుగల ఒక హరిజన బాలుడు దుర్మరణం పాలయ్యాడనీ ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు అందిన సమాచారం తెల్పుతోంది.

ఈ ప్రమాదంలో హరిజనుల ఇళ్లన్నీ పరశురాము (ప్రతి అయ్యాయనీ, దుర్మరణం పాలైన బాలుని తండ్రిని రక్షించడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి చేతులు కాలాయనీ కూడా తెలియవచ్చింది.

చేతులు కాలిన వ్యక్తిని ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదంలో రు 30 వేలు విలువగల ఆస్తి నష్టం సంభవించిందని అంచనా.

—:o:—

నిర్వాసితులైన స్వర్ణకారులు

అధిక సంఖ్యాకులు తిరిగి వృత్తి చేపట్టినట్టు లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11 : స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు మూలంగా నిర్వాసితులైన 270 మంది స్వర్ణకారులలోను 228 వేలమంది సర్టిఫికేటులతో తిరిగి వృత్తి చేసుకొంటున్నట్లు ఆర్థికమంత్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ప్రత్యామ్నాయ వృత్తులు చేపట్టటానికి 46 వేలమంది వ్యక్తులకు బుణాలు మంజూరు చేసినట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఉపాధి కేంద్రాలద్వారా 11 వేలమందికి ఉద్యోగాలు ఇప్పినట్లు, ఎనిమిదివేలమందికి ఇతర ఉపాధి సౌకర్యాలు కలుగజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

—:o:—

పశ్చిమబెంగాల్ ప్రతిపక్షాల వాకౌట్

కలకత్తా, మార్చి 11—ప్రభుత్వోద్యోగుల కోరికల ఎడల ప్రభుత్వం అనుసరిస్తున్న సామ ఘాతి రహిత విధానానికి నిరసనగా పశ్చిమ బెంగాల్ శాసన సభలోని ప్రతిపక్షాల వారు నేడు వాకౌట్ చేశారు.

వామపక్షాలకు చెందిన నాయకులు శాసన సభముందు ఉద్యోగుల ప్రదర్శనలను ముఖ్యమంత్రి శ్రీ సేన్ దృష్టికి తేగా "ప్రభుత్వం వారి యెడల సానుభూతితోనే ఉన్నదనీ, ప్రతిపక్షాల వారి సానుభూతి కృత్రిమంగా ఉన్నదనీ" అనటంలో సభలో గందరగోళం చెలరేగింది.

ఆర్థిక చిక్కులవల్ల ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలు తీర్చలేక పోతున్నదని, సద్దుమణిగాక శ్రీ సేన్ చెప్పారు.

"పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలి"

రాజ్యసభలో చినాయ్ ప్రభృతుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 11: దేశంలో పెట్టుబడి వాతావరణాన్ని సత్వరమే పునరుద్ధరించవలసిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను మరొకసారి పరికించవలసిందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బాబుభాయ్ చినాయ్ నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేశారు.

సాధారణ బడ్జెట్‌పై నేడు తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు చినాయ్, ఆర్. కె. భువల్కా, సి. డి. పాండేగారలు ప్రైవేటు రంగానికి ఎక్కువసౌకర్యాలు కలుగజేయాలని వాదించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కె. కుమారన్ మాట్లాడుతూ ఆర్థికమంత్రి ప్రైవేట్‌రంగం పరిశ్రమలకు, విదేశీ ప్రైవేట్ పెట్టుబడిదారులకు, ఎక్కువ అనుకూలంగా ఉంటున్నారని ఆరోపించారు.

ప్రభుత్వం పబ్లిక్‌రంగం పరిశ్రమలను ప్రైవేటురంగం పరిశ్రమల మాదిరిగా మారుస్తున్నందుకు శ్రీ కుమారన్ ఆందోళన వెలిబుచ్చారు.

గుప్తధనం పట్టివేయడానికి, పన్నులు ఎగనేసేవారిని పట్టివేయడానికి డిటెక్టివ్‌ల సహాయం తీసుకోవలసిందిగా ప్రొఫెసర్ ఎం. రత్నస్వామి (స్వతంత్ర) ఆర్థికమంత్రిని కోరారు.

పారిశ్రామికవేత్తలతోను, విదేశీ పెట్టుబడిదారులతోను విశ్వాసంకలుగజేయడానికై పన్నుల విషయంలో సుస్థిరమైన విధానం అవలంబించాలని డాక్టర్ బి. ఎన్. ప్రసాద్ (నామినేట్) కోరారు. సుగులు బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆయన ఆర్థికమంత్రిని అభినందించారు.

వ్యక్తిగత పన్నుల విధింపు విషయంలో ఉపశమనం కలిగించారనడం "సముద్రంలో నీటి బిందువు" వంటిదని, భారత్‌లో పన్నుల విధింపు పద్ధతి ప్రపంచంలోనే అగ్రస్థానంగా ఉన్నదని, డాక్టర్ ప్రసాద్ వివరించారు. పన్నుల విధానాన్ని క్లుప్తీకరించాలని తరచు మార్పులు చేయరాదని అన్నారు. విద్యకు కేటాయించిన మొత్తం అసంతృప్తికరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఇచ్చి వారి ప్రతిపత్తిని మెరుగుపరచాలని డాక్టర్ ప్రసాద్ వివరించారు.

శ్రీ బాబాభాయ్ చినాయ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా తెల్పారు: సమిష్టి "వినియోగ పన్నులపై ఎక్సైజు సుంకం తగ్గింపుద్వారా ప్రైవేటు రంగానికి నిర్మితమైన ప్రతిపదికపై కొన్ని ఉపశమనలు కలిగించారు. కొన్ని పరిశ్రమలలో ఉత్పత్తి పెంపుదలకు అవి ఉద్దేశించబడినవి.

"పన్నుల పరపతి సర్టిఫికెట్ పథకాలను పెక్కుఅంక్షలతో రూపొందించారు. కంపెనీలు ఆర్థిక సహాయ సంస్థలనుండితీసుకున్న బుణాలను తిరిగి చెల్లించడంతోపాటు ఆదాయపన్ను, సర్‌టాక్స్ రాయితీలను వినియోగించుకొనే అవకాశం ఉండాలి. ఎగుమతులపై విధించే పన్నుల విషయంలో ప్రస్తుతం ఇస్తున్న సౌకర్యాలు కొనసాగించాలి.

కృత్రిమ ఎముకలు

వాషింగ్టన్, మార్చి 11 : అల్యూమినియం ఆక్సయిడ్‌తోను, ప్లాస్టిక్ మిశ్రమంతోను కలిసిన మట్టి లాంటి పదార్థంతో కృత్రిమ ఎముకలను తయారు చేస్తున్నారు. ఇవి ప్రాణులలోని మామూలు ఎముకల వలెనే పని చేస్తున్నాయి.

ఇల్లినాయిస్ రాష్ట్రంలోని హేగర్ పాటరీస్, బాక్సటర్ లేబొరేటరీస్ సంస్థలవారు నార్త్ వెస్ట్రన్ విశ్వ విద్యాలయం ఆచార్యుడు డాక్టర్ లేమాన్ స్మిత్ సహకారంతో ఈ ఎముకలను రూపొందించారు. వీటిని ప్రస్తుతం కుందేళ్లపై ప్రయోగం చేసి చూస్తున్నారు. కృత్రిమ ఎముకలు గట్టిగాను, వంగేవిగాను ఉండడమే కాకుండా, జీవకణాలు సులభంగా వాటికి అతుకుకొని పోతున్నవని తేలింది.

శస్త్ర చికిత్సలో విడిగా ఈ ఎముకలను వినియోగించడానికి వీలు పడుతుంది. అయితే మానవులకు ఉపయోగించడం కోసం ఇంకా రెండు మూడేళ్ల పరిశోధన జరపవలసి ఉన్నది.

(నాఫెన్)

రోడ్ రవాణాశాఖ వృద్ధికి ఆటంకాలు

మంత్రి గురుమూర్తి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : "వాహనాలపై పన్నులు" పద్దును ప్రతిపాదిస్తూ, ఈ శాఖకు పన్నుల రూపంలో పాలనరి రు. 6 కోట్లు ఆదాయం వస్తున్నట్లు అంచనావేయబడిందనీ, ఇదివాక, పర్మిట్ల జారీ పునరుద్ధరణ, సర్టిఫికేట్లు, లైసెన్సులు మొదలైన వాటి రుసుముల క్రింద రు. 63,75,000 బస్సులు లారీలు యజమానులనుంచి వసూలుచేయబడుతున్నవనీ కార్మిక, రవాణాశాఖమంత్రి శ్రీ గురుమూర్తి వివరించారు. ఈ విధంగా మొత్తం రు. 6,63,75,000 ఆదాయంరాగా, పాలు సరి రు. 15,05,000 ఖర్చు అవుతోందనీ, ఇది మొత్తం ఆదాయంలో రెండు శాతానికి కాస్త ఎక్కువ అనీతెల్పారు.

మంత్రి రవాణాశాఖ పరిపాలన వ్యవస్థను వివరించి, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన మోటారు వాహనాల నిబంధనలను అమలులోకి తేవటం జరిగిందన్నారు.

జాతీయం చేయబడిన రోడ్డు రవాణా వ్యవస్థను విస్తరించి, రాష్ట్రప్రభుత్వం ఇంతవరకూ రు. 587.56 లక్షలు తన వాటా పెట్టుబడిగా చెల్లించిందని మంత్రి చెప్పారు. 1963—64 సంవత్సరాంతానికి కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖ సంస్థ పెట్టుబడిలో తమ వాటా క్రింద రు. 171.83 లక్షలు చెల్లించాయనీ, ఉస్మానియా అనుసంధాన రేఖాప్రభుత్వం 1964—65 ఆర్థిక సంవత్సరంలో ఇంకా రు. 24 లక్షలు చెల్లించవలసి ఉన్నదనీ తెల్పారు. రోడ్డు రవాణా సంస్థ సామర్థ్యాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

పెట్టుబడి కొరత మూలంగా రోడ్డు రవాణా జాతీయీకరణ కార్యక్రమాన్ని ఇప్పటికంటే శీఘ్రముగా అమలుచేసే వీలులేదని శ్రీ గురుమూర్తి చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చిన పెట్టుబడి తగినంతగా లేనందువల్ల, రవాణాసంస్థ తన విస్తరణ కార్యక్రమం అమలుకు సొంత సాధన సంపత్తిని వినియోగించుకుంటున్నదని తెల్పారు. రోడ్డు రవాణాసంస్థపై విధిస్తున్న రాబడిపన్ను, జాతీయీకరణ కార్యక్రమాన్ని శీఘ్రంగా అమలు చేయటానికి మరొక అంతరాయంగా ఉన్నదనీ, ఈ పన్ను ఆ సంస్థను క్రుంగదీస్తున్నదనీ మంత్రి అన్నారు. రవాణాసంస్థకు కేటాయించిన రు. 73 లక్షలు అత్యంతావశ్యకమని చెబుతూ, ఆయన తమ ప్రసంగాన్ని ముగించారు.

—:o:—

ధన్‌బాద్ ఆసుపత్రి సిబ్బంది

విద్యార్థుల అల్లర్ల ఫలితంగా గైరు హాజరు

ధన్‌బాద్, మార్చి 11 : ధన్‌బాద్ గనుల పాఠశాలల విద్యార్థి ఒకరు ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినప్పటినుంచి, అంటే గత సోమవారంనుంచి ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, నర్సులు, అటెండర్లు, తదితర సిబ్బంది విధి నిర్వహణకు హాజరుకావడంలేదు.

సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ సహపాఠి మరణించాడని భావించిన విద్యార్థులు ఆసుపత్రిపై దాడిచేశారు. ఆసుపత్రిలో పనిచేసే పెక్కుమంది వైద్యుల యిళ్ళపై కూడా వారు దాడిచేశారు. ప్రయివేట్ వైద్యులు కూడా భయంతో తమ ఆసుపత్రులను మూసివేశారు.

సాయుధ పోలీసులు వైద్యుల యిళ్ళకు కావలా వున్నారు.

దాదాపు అయిదువందలమంది విద్యార్థులు నిన్న 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి పురవీధులగుండా ఊరేగింపు జరిపారు. దారిపొడవునా దుకాణాలను మూసివేయవలసిందిగా వారు కోరడంతోనే దుకాణదారులు అలా చేశారు.

ధన్‌బాద్ ఆసుపత్రిలో పనిచేయడం కోసం జిల్లాబోర్డు వైద్యసిబ్బందిని పిలిపించారు.

గృహదహనాలు, దోపిడీ మొదలైన ఆరోపణలపై పోలీసులు పెక్కుమంది విద్యార్థులమీద కేసు బనాయించారు.

హిందీ, అన్యభాషాప్రాంతాలు రెండుమండలాలుగా విభజన

భాషాసమస్య పరిష్కారానికి లోహియా సూచన

బొంబాయి, మార్చి 12—దేశ విచ్ఛిత్తిని నివారించాలంటే, హిందీయేతర భాష ప్రాంతాల ప్రజలపై హిందీ బలవంతంగా రుద్దేయత్నమేదీ జరుగరాదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా నిన్న ఇక్కడ ప్రకటించారు.

బొంబాయి వర్కింగ్ ఒర్నలిస్టుల యూనియన్ ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ హిందీని జాతీయ భాషగా చర్చించే దశ "గతించింది" అని డాక్టర్ లోహియా అన్నారు.

"దేశంలోని హిందీ భాష ప్రాంతాలను హిందీయేతర భాష ప్రాంతాలను రెండు వేర్వేరు మండలాలుగా విభజించడమే ఉత్తమ పరిష్కారమార్గం" అని ఆయన అన్నారు. హిందీ భాష ప్రాంతంలో హిందీతోను, తదితర ప్రాంతాలతో ఇంగ్లీషుతోను కేంద్రం ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చునని ఆయన సూచించారు.

హిందీని అధికార భాషగా అంగీకరించడానికి మానసికంగా ప్రజలలో అనుకూల వాతావరణం కల్పించే విషయంలో కాంగ్రెస్ లక్ష్య శుద్ధితో కృషి చేయకపోవడమే హిందీ పట్ల వ్యతిరేకత ప్రబలడానికి కారణమని ఆయన అన్నారు.

మాతృ భాషను మాధ్యమంగా ఇంగ్లీషులో బోధన జరగడంవల్ల మన దేశంలో విజ్ఞాన, గణిత శాస్త్రాల వ్యాప్తికి అవరోధం కలిగిందని ఆయన అన్నారు.

విద్యా, పారిశ్రామిక, తదితర రంగాలలో హిందీ ప్రాంతాలు మిగిలిన వాటికన్నా వెనుకబడి ఉన్నాయనీ, ఇంగ్లీషును తొలగించడం వల్ల ఆ ప్రాంతాలకు ప్రయోజనం కలుగగలదనీ, తత్ఫలితంగా హిందీయేతర ప్రాంతాలవారికి హిందీ అంగీకార యోగ్యం కాగలదనీ, లేక ఆయా ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం చేకూరగలదనీ ఆయన అన్నారు.

హిందీ భాషా ప్రాంతాలలో ఇంగ్లీషు రద్దు వల్ల నష్టం కలిగే పక్షంలో, ఇంగ్లీషు పునరుద్ధరణకు సుముఖత ప్రకటగలదని, నిమ్మట ఇక వివాదమే ఉండబోదనీ ఆయన వివరించారు.

యు. పి. విధాన సభలో "సంతాప ప్రకటన"

ప్రతిపక్షాల చర్య

లక్నో, మార్చి 12—"ప్రభుత్వం ఉపాధ్యాయుల కోర్కెలను సమ్మతించనందుకు నిరసనగా "ఉత్తర ప్రదేశ్ విధాన సభలో ప్రతిపక్షాలవారు నిన్న తమ "సంతాపాన్ని" ప్రకటించి, వాకౌట్ చేసేముందు ఒక్క నిముషం మౌనంగా నిలబడ్డారు.

నిన్నటినుంచి ప్రారంభమైన హైస్కూళ్లు, ఇంటర్మీడియెట్ పరీక్షలలో పరిశీలకులుగా ఉపాధ్యాయులు పనిచేయటంలేదు.

ఉపాధ్యాయుల కోర్కెల విషయంలో ప్రభుత్వం మొండి ధోరణి వహించి న్యాయాన్ని వాశనం చేసిందని ప్రతిపక్షాల సమయం ప్రారంభం కానుండగా శ్రీ భక్తసింగ్ లేచి చెప్పారు.

పరీక్షలను పోలీసు బలగంతో జరిపించడం అసంబద్ధంగా వుందని శ్రీ సింగ్ అన్నారు.

డాక్టర్ జెడ్. ఎ. అహమ్మద్ (కమ్యూ.), శ్రీ రామసుందర్ పాండే, (సంయుక్త సోషలిస్టు), శ్రీ భాను ప్రతాపసింగ్ (స్వతంత్ర పార్టీ), శ్రీ నేకరాం శర్మ (స్వతంత్ర)లతో సహా ప్రతిపక్షాల నాయకులు శ్రీ సింగ్ చెప్పిన విషయాలనే చెప్పి, "ఇవాళ మాకు సంతాప దినం" అని అన్నారు.

ఒక్క నిముషం మౌనంగా, నిలబడ్డ తర్వాత ప్రతిపక్షాలవారు నిన్న సభకు హాజరు కాకుండా వాకౌట్ చేశారు.

ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నప్పటికీ, ఉత్తర ప్రదేశ్ బోర్డు రాష్ట్రమంతటా నిన్నటినుంచీ, హైస్కూళ్లు, ఇంటర్మీడియెట్ పరీక్షలను ప్రారంభించింది. ఏ పరీక్ష కేంద్రం దగ్గర ఇంతవరకు ఎలాంటి పంగనామం జరగలేదని ఒక అధికారి అన్నారు.

(ఉపాధ్యాయులు తమ కరువుభత్యాన్ని పెంచమని కోరివున్న సంగతి పాఠకులకు విదితమే.)

మఫత్‌లాల్ గ్రూప్
సూటింగులు
ఇంకా "టిలిబైట్", "మల్టిబైట్", కాటన్/"బిలీన్" సూటింగులు

న్యూ కోరక్ (కోరక్) అహమదాబాద్ • న్యూ కోరక్, వడోదరా • ప్లాండర్డ్ కొంబాటాలు • ప్లాండర్డ్ (న్యూ టైప్), కొంబాటాలు • ప్లాండర్డ్ రేవాడ్ సూట్స్, కొంబాటాలు • సూట్స్ (న్యూ యూనియన్), కొంబాటాలు, మూరక్ కాంస్, మూరక్, పవకోలార్ సైన్, నవపారి.

Aiyar's M.G.S. Tel: Pt.

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము,

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*

టైర్ల రికార్డ్*

మొట్ట మొదటి కొత్తటైరు—	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రెడ్—	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్	15,321 మైళ్ళు. ఇంకా 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడ్‌లో ఇటువంటి అసాధారణమైన మన్నిక సామాన్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది :

1. టైర్లను క్షుణ్ణపరచి, గాజు పెంకులు, మేకులు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను తొలగించి, లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి, మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము.
2. అవసరమైనచోట కొత్త ట్రెడ్‌ను చేర్చి రేపింగులను వ్యవస్థపరుస్తాము.
3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్స్‌చరి దళసరి కామెల్‌బాక్ రబ్బరులోని జిగురును కాపాడడానికి, ఎయిర్ కండిషన్డ్ గదులలో భద్రపరచి ఉంచిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ టైరు మొత్తముమీద చాలా మైళ్ళు వస్తుంది. మీరు చెల్చించే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట్టుబడి.

TVS
టివియస్—
ఇండియాలో రిట్రెడ్‌చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
స్థావరాలు: పుదుక్కోటై • మద్రాసు • కోయంబత్తూరు
బెంగుళూరు • తిరునల్వేలి • కరీంద్రాదాసు

చూడండి: ఇది ప్రస్తుతం వాడకంలో ఉన్న టైరు చిత్రము. రికార్డులు మా మద్రాసు ఆఫీసులో చూడవచ్చు.

కార్మికులకు నివాస గృహాల నిర్మాణం

యజమానులపై బాధ్యత విధించే శాసనం ప్రతిపాదనకు యోచన

న్యూఢిల్లీ, మార్చి 11 : పారిశ్రామిక సంస్థల యజమానులు విధిగా తమ కార్మికులకు గృహాలు నిర్మించేటట్లు చేయడానికి శాసనం తీసుకువచ్చే ప్రతిపాదన కేంద్ర సమతుల్యం జరిగేలాలో చేరుతని కేంద్ర గృహనిర్మాణ శాఖా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా నేడు లోక్ సభలో తెలిపారు.

శ్రీ ఖన్నా కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, లోగడ కార్మికులకు గృహాల నిర్మాణానికై పారిశ్రామిక యజమానులకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం ఋణం, 25 శాతం పబ్లిక్‌కింద ఇచ్చేదని తెలిపారు.

ఇప్పుడు పారిశ్రామికులకు భారం తగ్గించడానికై 75 శాతం ఋణం, 25 శాతం పబ్లిక్ ఇవ్వాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.

దీనికి తగు ప్రత్యామ్నాయం లభించేవరకూ ఆర్థిక మంత్రిత్వశాఖ, ప్లానింగ్ కమిషన్, వాణిజ్య, పరిశ్రమలు, గృహ నిర్మాణశాఖలు ఈ విషయం పరిశీలించగలవని ఆయన అన్నారు.

రెండవదిగా పారిశ్రామిక కార్మికుల గృహనిర్మాణ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ ఖన్నా తెలిపారు.

మొదటిది : భూమి సేకరించడం కష్టమయినదో, పారిశ్రామికరంగంలో గృహాల నిర్మాణానికి భూమి లభ్యం కావడానికి వీలుగా విధాన కార్యక్రమాన్ని సరళం చేయడం జరుగుతుంది.

రెండవది: పరిశ్రమల విస్తరణకై కొద్ది పాటి బంజరు భూములు మాత్రమే పారిశ్రామికులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా చాలభాగం మిగిలిపోయి వున్నది. ఈ భూమి పారిశ్రామిక కార్మికులకు గృహాల నిర్మాణానికి ఉపయోగించవచ్చునేమో పరిశీలిస్తారు.

—:o:—

కాశ్మీర్ బడ్జెట్

జమ్ము, మార్చి 11 : జమ్ము కాశ్మీర్ రాష్ట్రపు ఆర్థికమంత్రి శ్రీ గిరిధారీలాల్ డోగ్రా 5.77 కోట్ల రూపాయల లోటుతో శాసనసభలో 1965—66 సం. లానికి బడ్జెట్ ప్రతిపాదించారు. కొత్తపన్నుల ప్రతిపాదనలేవీ లేవు.

నాల్గవ ప్రణాళికలో బాలల ఆహారోత్పత్తి

12000 టన్నులు ఉండగలదట

న్యూఢిల్లీ, మార్చి 11 : నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో బాలల ఆహార ఉత్పత్తి లక్ష్యాన్ని 12,000 టన్నులు ఉండాలని ప్రణాళికా సంఘం నిశ్చయించినట్లు కేంద్ర పరిశ్రమల ఉపమంత్రి వెల్లడించారు.

శ్రీ డి. దేవసేనందన్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ పిల్లల ఆహారం దేశంలో చాలినంతగా లభించకపోవటానికి కారణం సరఫరా తక్కువ కావటమేనని అన్నారు. దేశంలో అవసరాలకు 7500 టన్నుల పిల్లల ఆహారం అవసరం ఉంటే దాదాపు 6500 టన్నుల ఉత్పత్తి జరుగుతోందని ఆయన అన్నారు.

పిల్లల ఆహార ఉత్పత్తి చేయటానికి కర్మాగారాలు స్థాపించడానికి 8 దరఖాస్తులను కేంద్రం పరిశీలిస్తోందని ఆయన తెలియజేశారు.

—:o:—

గుర్తింపుకోసం సభ్యుని క్షోభ

న్యూఢిల్లీ, మార్చి 9 : సభాపతి తనని గుర్తించటంకోసం సభ్యుడు శ్రీ దవీసింగ్ నేడు రాజ్యసభలో "ఏయ్" అని పెద్దగా కేకవేశారు. పరోక్ష అనుబంధ ప్రశ్న వేసేందుకు అనుమతికోసం ఆయనట్లు అరిచారు.

"అనుమతి ఇవ్వలేనందుకు తమ విచారాన్ని వ్యక్తపరుస్తూ "గౌరవ సభ్యుడు" నా దృష్టినాకర్షించి దేనిని ఆకర్షించ నవసరంలేదు" అన్నారు సభాపతి శ్రీ జాకీర్ హుసేన్.



సిస్సామిసెట్స్, విలియమ్స్ కాలేజీ, విలియమ్స్ కాలేజీ రాజకీయ శాస్త్రాధిపతి డాక్టర్ జేమ్స్‌మాక్ గ్రెగర్‌బర్డ్ మరియు సాయంత్రం మద్రాస్ విశ్వవిద్యాలయం రాజకీయ విభాగంలోని సాంఘికశాస్త్ర బృందం సభ్యులను కలుసుకున్నారు. ఉపాధ్యక్షులు డా. ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ కూడా పాల్గొన్నారు.

ఎరువుల సప్లయి, పరపతి వసతులలో రాజకీయాలు

కేంద్ర ప్రవీణుల సంఘానికి గన్నవరం సమితి సభ్యుల ఫిర్యాదు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గన్నవరం, మార్చి 11 :

రైతులకు ప్రభుత్వం ఇచ్చే పరపతి సౌకర్యంగాని, ఎరువులు గాని సకాలంలో లభించడం లేదని, దానికి రాజకీయాలు ప్రధాన కారణంగా వున్నాయనీ గన్నవరం సమితి సభ్యులు కేంద్ర ప్రభుత్వం నియమించిన ఎరువుల ప్రవీణుల సంఘానికి స్పష్టం చేశారు.

ఎరువుల పంపిణీకి సహకార సంఘాలతో పాటు పోటీకి ప్రైవేటు సంస్థలుకూడా ఉండాలని, సమితులద్వారా ఎరువుల పంపిణీ ఏర్పాట్లు చేయడంకూడా బహుళుకారి కాగలదన్న సూచనలుకూడా వినవచ్చాయి.

ఎరువుల బ్లాక్ మార్కెట్ వ్యాపారం విరివిగా సాగుతున్నదని, దానివల్ల ఎరువుల వాడకంపట్ల రైతులు ఎంత శ్రద్ధగా ఉన్నదీ విదితం అవుతున్నదనికూడా ప్రవీణుల సంఘం అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం ఇస్తున్న పరపతి సౌకర్యాలు ఎరువులు కొనటానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నది ? ఒక్క సహకార సంఘాలద్వారానే ఎరువుల పంపిణీజరగటం భావ్యమా ? ఎరువుల అమ్మకంలో బ్లాక్‌మార్కెట్ ఎంతవరకు వ్యాపించింది. ? మొదలగు విషయాలను ఎరువుల ప్రవీణుల సంఘం సభ్యులు విన్న పాయంకాలం గన్నవరంలో సమితి సభ్యులతోను రైతులతోను, ఉద్యోగులతోను చర్చించారు.

గన్నవరం సమితి కార్యాలయంలో జరిగిన ఈ సభలో కమిటీ సభ్యులతోపాటు సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కరియప్ప, ప్రాంతీయ జాయింటు రిజిస్ట్రార్ శ్రీ టిర్స్ హాస్పేస్, జిల్లా కేంద్ర డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ పి. హనుమంతరావు, ఎరువుల చీఫ్ ఇన్స్పెక్టరు శ్రీ డి. సత్యనారాయణ పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు పశు పోషణ కేంద్రాన్ని, కృత్రిమ పశు సంవర్ధక కేంద్రాన్ని సందర్శించారు. గన్నవరంలో శ్రీ గూడవల్లి రాధాకృష్ణారావు గొట్టపులావుం ద్వారా పంపిస్తున్న పూజా జాయింటు వేసియర్ గట్టిని పరిశీలించారు. అత్కూరులో శ్రీ రాజమన్నార్ పెంచుతున్న పండ్ల తోటలను, తేలప్రోలులో పెంచుతున్న టొమాటో తోటలను పరిశీలించారు.

సమితి అధ్యక్షులు శ్రీ జి.సి.ఎస్. రాయుడు, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ వెంకట్రావెరెడ్డి స్వాగతం చెప్పారు.

ప్రవీణ కమిటీ అధ్యక్షులు శ్రీ శివరామన్ ప్రసంగిస్తూ రైతులు ఎరువులు కొనుక్కోటానికి ప్రభుత్వం పరపతి మీద ఆధారపడుతున్నారా లేదా ఇతరవిధాలతో డబ్బు చెల్లించి ఎరువులు కొనుక్కుంటున్నారా అని అడిగారు. ఇతర ఏర్పాట్లతో రైతులు కొనుక్కొనే ఎరువులు 50 శాతం మాత్రమే అన్నారు. ప్రభుత్వ పంపిణీ సకాలంలో అందనందున ఎక్కువ సడ్డికి అప్పుతెచ్చి బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవలసి వస్తున్నదన్నారు. అనవసరమైన దానికి ప్రభుత్వ పరపతి వెచ్చించి చివరకు ఎరువులు కొనుక్కోవటానికి పరపతి సౌకర్యం ఉపయోగించుకోటమే తేలేమో అని శ్రీ శివరామన్ అభిప్రాయపడ్డారు.

ఎరువుల పంపిణీ యూపత్తు సహకార సంఘాలమీద పెట్టవచ్చా అనే విషయం తరువాత చర్చించారు. పోటీకి ప్రైవేటు సంస్థలు ఉండాలి అనే అభిప్రాయం పలువురు వ్యక్తం చేసినా సహకార సంఘాలలోని లోట్సు, పర్దు బాటుచేసి రాజకీయ ప్రాబల్యం లేకుండా ప్రాథమిక సహకార సంఘాలద్వారా సభ్యులను, సభ్యులు కానివారికి ఎరువులు అందే పద్ధతి ఆలోచించాలి అన్నారు. జిల్లా పరిషత్‌లకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలకు లేక సరావరి పంచాయితీ సమితులకు అందచేయుట బాగుంటుందని పలువురు సూచించారు. సరుకు రవాణారేటు గిట్టుబాటు కాక కాలయాపన అయ్యగుతున్నదన్నారు. సకాలంలో ఎరువులు సప్లయి అయితే మాటికి 50 శాతం ఎక్కువ వాడకం జరుగుతుందని, అందుమూలంగా ఆహార ఉత్పత్తి అధికం చేయవచ్చు అని రైతులు సూచించారు. కృష్ణా జిల్లాలో 2 కోట్ల రూపాయలు విలువగల ఎరువులు ఖర్చు అవుతున్నాయని అందులో పరపతి సౌకర్యము 50 లక్షలు వరకే మంజూరవుతున్నదన్నారు. అధించే పరపతి సౌకర్యంలో 30 శాతమే ఎరువుల క్రింద ఖర్చు అవుతున్నదని అంచనా వేశారు. బ్లాకు మార్కెటు విషయంలో మూజర్ పిస్పేట్‌లో బ్లాక్ మార్కెట్ లేదని వివరించేశారు.

అమోనియా ధర రు. 33 రూపాయలయితే, బ్లాకు మార్కెట్‌లో 50 రూపాయలు అమ్ముతున్నారు. 62—63లో అమోనియం సల్ఫేటు 100 రూపాయలు అమ్ముడయి, యూరియా ధర 32రూపాయలు అయితే బ్లాక్‌మార్కెట్‌లో 50 రూపాయలు అమ్ముతున్నదన్నారు. ఇంత ప్రబలంగా బ్లాకు వ్యాపారం వ్యాపించటంవల్ల రైతులలో ఎరువుల వల్ల ఎంత శ్రద్ధ ఉంటో విశదమైందని శ్రీ శివరామన్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 10: గుప్త ధాన్యాన్ని కరువుగాలే విషయంలో ఆదాయం పన్ను అధికారులకు అదనపు అధికారాలను పంచ్రతింపజేయడానికి ఉద్దేశించి 1965 ఆదాయం పన్ను సవరణ బిల్లును రాజ్యసభ నిన్న ఆమోదించింది. లోక్‌సభ ఈ బిల్లును ఇదివరకే ఆమోదించింది.

ఫ్రాన్స్‌లో భర్తల పెత్తనానికి స్వస్తి

పారిస్, మార్చి 11 : భర్తల అప్రతిహత అధికారాలకు స్వస్తి చెప్పి వివాహిత స్త్రీలకు ఇతోధికమైన హక్కులను ప్రసాదించే శాసనాన్ని ఫ్రెంచి ప్రభుత్వం తల పెట్టింది.

ఫ్రెంచి పార్లమెంటు రానున్న సమావేశాలలో ప్రవేశపెట్టనున్న ఈ శాసనాల రీత్యా, ఫ్రాన్స్‌లోని వివాహిత స్త్రీలకు, బ్రిటన్, అమెరికా, మరి పెక్కు దేశాలలో ఎన్నో తరాలుగా ఉన్నహక్కులుప్రాప్తిస్తాయి.

భర్తల అనుమతితో ప్రమేయం లేకుండా బ్యాంకులో డబ్బుదాచికోవడానికి ఉద్యోగంలో చేరడానికి, తన వేతనాన్ని యథేచ్ఛగా ఖర్చు చేసుకోవడానికి తమ పిల్లల విద్య విషయంలో నిర్ణయాలు గైకొనడానికి అధికారం ప్రాప్తిస్తుంది.

భర్తలకు భార్యలపైన, వారి ఆస్తిపాస్తులపైన సర్వాధికారం కల్పించిన నెపోలియన్ కాలం నాటి శాసనం ఈ బిల్లు చట్టంగా రూపొందడంతో అంతరిస్తుంది.

సొంత పరతులపై విదేశ పెట్టుబడుల స్వీకారం

భారత ప్రభుత్వ వైఖరిపై లోక్‌సభలో శ్రీ కృష్ణమాచారి విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11 :

భారత దేశానికి కొత్త పరిశ్రమల స్థాపనకు విదేశ పెట్టుబడి అవసరమని, అయితే ఇతరుల పరతులపైగాక, మన సొంత పరతులపైనే అలాంటి పెట్టుబడిని స్వీకరించడానికి సిద్ధపడి గలమని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్ సభలో చెప్పారు.

విదేశీ పెట్టుబడి రావడానికి ఇప్పుడు వాతావరణం బాగా ఉండక పోవచ్చును, కాని పరిస్థితులు మారతాయని ఆయన అన్నారు.

విదేశీ పెట్టుబడి విషయంలో ప్రభుత్వ విధానంపై సభ్యులు అడిగిన పెక్కు ప్రశ్నలకు టి. టి. కె. జవాబిచ్చారు.

విదేశీ పెట్టుబడిని గురించి ఆర్థికమంత్రికి ఎలాంటి దృక్పథం ఉన్నదని, ఆయనను సంతృప్తి పరచగల అంశమేదని శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగారు. విదేశీ పెట్టుబడికి ప్రోత్సాహకరమైన పెక్కు చర్యలను తీసుకొన్నా ఆ పెట్టుబడి భారత్‌కు రాకపోవడానికి కారణమేమిటని శ్రీ డి. సి. శర్మ ప్రశ్నించారు.

శ్రీ మాథుర్ ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబిస్తూ, నాల్గవ ప్రణాళికలో కొత్త పరిశ్రమలను స్థాపించడానికి మనకు ఇతోధికంగా విదేశ సహాయం కావలసి ఉన్నదని, అంతేకాకుండా బాకీ ఉన్న మొత్తాన్ని చెల్లించవలసి ఉన్నదని అన్నారు.

ప్రయివేటు విదేశీ పెట్టుబడిని వాంఛించేదిమనంఒక్కరేమీకాదని కెనడా, ఆస్ట్రేలియా బ్రెజిల్‌వంటి దేశాలకు కూడా దాని అవసరం ఉన్నదని, అందువల్ల భారత్‌కు విదేశాలనుంచి ప్రయివేట్ పెట్టుబడి ఎంతవరకు రాగలదో చెప్పడం కష్టమని ఆయన తెలిపారు.

పెట్టుబడిని స్వీకరించేటప్పుడు, భారత్ ఇతరుల పరతులపై కాకుండా తన సొంత పరతుల పైనే దీనిని స్వీకరించగలదని, విదేశీ పెట్టుబడికి సౌకర్యాలను కల్పించే విషయంలో మన ఆత్మ గౌరవానికి భంగం కలుగని రీతిలో వ్యవహరించగలమని ఆయన చెప్పారు.

మూడు ట్రాక్టర్ కర్మాగారాల స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 11 : దేశంలో ట్రాక్టర్లతయారుచేయడానికి పబ్లిక్‌రంగంలో మూడు కర్మాగారాలు నెలకొల్పడానికి సంకల్పించినట్లు కేంద్ర పరిశ్రమ, వస్త్రశాఖల ఉపమంత్రి శ్రీ బిజుదేంద్రధమిశ్రా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. పి. షా ప్రశ్నకు శ్రీ మిశ్రా సమాధానమిస్తూ, ఈ కర్మాగారాలు నెలకొల్పడంలో సహకరించడానికి సోవియెట్ యూనియన్, జెకోస్లావేకియా, ఫ్రాన్సు సంస్థల తెలిపాయని చెప్పారు.

ఒక కర్మాగారం విషయంలో అప్పుడే నిర్ణయం అందినదని, మిగిలిన రెండింటి నిర్ణయాలకోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని శ్రీ మిశ్రా తెలియజేశారు.

బహుమతి దాయి పథకం

న్యూఢిల్లీ, మార్చి 11 : బహుమతి బాండ్ల పథకం ఈ నెలాఖరు లోపల ఒకటవ తేదీతో నిలిపివేయబడినా, అప్పటివరకూ స్వీకరించిన బాండ్లపై బహుమతులు కొనసాగుతాయని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో శ్రీ పి. డి. పాండేకు స్పష్టంచేశారు.

బహుమతిలబ్ధుల మొత్తం చెల్లింపు గడువు పూర్తికాగానే ఈ పథకంకింద డబ్బు వాపసు తీసుకోవచ్చునని ఆయన చెప్పారు.

లక్షపిమంది యాత్రికులతో చక్కని సదుపాయములతో

తే 26.4.65 నుండి నెల్లూరు పోర్టు పోయేబడుతున్న

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర లలో

వాల్తేరుదలచారా? అయితే వెంటనే బుక్ చేయండి

ఆంధ్రా ట్రావెల్ సర్వీస్, గాంధీనగర్ విజయవాడ-3. ఫోను 25:6

ఇంకా ఎడతెగని ప్రజా సమూహాన్ని కోలాహలంగా ఆకర్షిస్తూంది !

వీలే మీ కుటుంబ, బంధుమిత్ర సమేతంగా చేసి ఆనందించండి !!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

విజయవాడ – (ఫోన్: 2277) – బంభానా గ్రౌండ్సులో

—:o:—

రోజూ 2 ఆటలు

సా॥ 6-30, రా॥ 9-30

ప్రేక్షకుల సౌకర్యార్థం ఆదివారంతోపాటు శనివారం కూడా సా॥ గం॥ 3-00 లకు మ్యాటినీ ఏర్పాటు చేయబడింది.

—:o:—

మచిలీపట్టణమునకు చెందినవారై ప్రొఫెసర్ డి. కేశవరావు

క్రూరమృగములతో వారు చేయించు వివిధ రకములైనవులు పిల్లలకు, పెద్దలకు ఒకే స్థాయిలో వినోదము కలిగించును.

॥ 8 గం॥ 11 గం॥ మధ్య మొదటి ఏ రెండు తరగతులకైనా అడ్వాన్సుగా టిక్కట్లు కొనుక్కొని మీ సీట్లు గ్యారంటీ చేసుకొనండి.

SUVARNA

మ్యాన్స్‌ఫీల్డ్

కండ బలంగల ట్రైక్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం, గట్టితనం...కండబలం; అంటే మీరు కోరేది, మ్యాన్స్‌ఫీల్డ్...కండబలంగల టైర్. మ్యాన్స్‌ఫీల్డ్‌ను ఎంతో జాగ్రత్తగా చేసిందే పిదా; మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీని కలియ తిరుగండి. అది భారత దేశమంతటి ఇట్టివాటిలో ఆధునాతన మైనది అని మీకు తోస్తుంది. ఇచట ప్రతి టైర్‌కున్ను ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. ఆ శ్రద్ధ వైశిష్ట్య గురించియేగాని, సంఖ్య గురించి కాదు. రోజుకు ఎన్ని టైర్లు నిర్మించబడుతున్నవా అను విషయం చెప్పలేదు...కాని ప్రతి టైర్‌ను పరిపూర్ణతగల ఉత్తమమైనదగునటయే ముఖ్యాంశం. ప్రమాదమును నివారియించుట వల్లను, ఖండితమైన శోధనవల్లను మీకొనే ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరున్ను మీకు అధిక బలమును...అధిక భద్రతను, అధిక మైళ్ల నడకను, ఎక్కువసార్లు రీట్రెడ్ చేయు అనుకూలతను, అధిక ఖరుచును మోసే శక్తిని సమకూర్చుచున్నది. కండబలం గల ట్రక్ టైర్లు కావాలంటే మీరు కొనవలసింది మ్యాన్స్‌ఫీల్డ్...అమెరికన్ పాంతేక నైపుణ్యమునారం నిర్మించబడినవి.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు: ట్రక్‌లకు: 'సుపర్‌సైలర్,' 'సైలర్,' మరియు కార్లకు: 'బ్యాన్-ట్రెడ్' ఇంకా స్కూటర్‌లకు మరియు మోటార్ సైకిళ్లకు కూడా టైర్లు గలవు.

ప్రత్యేకంగా రీట్రెడ్ చేయబడిన స్టాండర్డ్: ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరుకు గంతు, ఆ టైరుకు నిర్మాణమందలి లోటు లేదని గ్యారంటీ ఇవ్వబడినది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఏ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మించబడినవి.

MRF

50 సంవత్సరముల ట్రైక్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

లింటాస్-MSF, 1-145 TL

(వెండితెరపనేల వెల ఒక రూపాయి. ప్రతులకు శ్రీవెంకటసాయి పబ్లికేషన్స్, మద్రాసు-17) (వి.మ.నే.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone; Vijayawada: 272 & 2660.